TGTEL/25/A2394

# ప్రజాక్షేత్రం

ప్రతి క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 03 | సంచిక: 82 | హైదరాబాద్ | గురువారం 10-09-2026 | పేజీలు: 08



2

## రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

- దేశంలో 7 కారిడార్లలో మల్టీ ట్రాకింగ్ పనులకు కేబినెట్ ఆమోదం
- రూ.10,783 కోట్ల వ్యయంతో ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం
- 5 రాష్ట్రాలు, 14 జిల్లాల మీదుగా సాగనున్న మల్టీ ట్రాకింగ్ లైన్లు
- అరకోణం-రేణిగుంట సెక్షన్‌లో 3, 4 లైన్ల నిర్మాణానికి ఆమోదముద్ర
- ఘట్‌కేసర్-కాజీపేట మధ్య రద్దీ తగ్గించేందుకు 4వ లేన్ నిర్మాణం
- సుమారు 300 కిలోమీటర్ల మేర కొత్తగా పెరగనున్న రైల్వే లైన్ సామర్థ్యం
- సరుకు రవాణా వేగవంతంతో పాటు ప్రయాణికుల నిరీక్షణ సమయం తగ్గుదల
- నిర్మాణం ద్వారా భారీగా పరోక్ష, ప్రత్యక్ష ఉపాధి అవకాశాల లభ్యత

## తెలంగాణలో బీజేపీదే అధికారం

- ఉత్తర్‌ప్రదేశ్ తర్వాత తెలంగాణపై బీజేపీ ఫోకస్
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది
- ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడండి
- బీజేపీ శ్రేణులకు బండి సంజయ్ కీలక పిలుపు
- పోలీసు కేసులకు భయపడొద్దని స్పష్టీకరణ
- 109 కేసులున్నా వెనక్కి తగ్గనన్న బండి
- గడప గడపకు వెళ్లాలని కార్యకర్తలకు సూచన

2





## మహిళా ఎమ్మెల్యేలను తోసేసింది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే

- అసెంబ్లీ గేటు వద్ద ఘటనపై వీడియో విడుదల
- సబిత, సునీత, కోవా లక్ష్మిలను వెనుక నుంచి నెట్టారని వ్యాఖ్య
- గంగుల కమలాకర్, సుధీర్‌రెడ్డిపై ఆరోపణలు
- మహిళా ఎమ్మెల్యేల మధ్యలోకి ఎందుకు వచ్చారని ప్రశ్న
- ఘటనపై తీవ్రంగా స్పందించిన మంత్రి
- వెనుక నుంచి నెట్టడం అనుచితమని వ్యాఖ్య
- ఇది కీచకపర్వంలా ఉందని విమర్శ
- మహిళా ఎమ్మెల్యేలకు గౌరవం ఇవ్వాలని సూచన
- ఘటనపై పూర్తి వీడియో విడుదల చేసిన సీతక్క

హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):

అసెంబ్లీ గేటు వద్ద జరిగిన తోపులాటపై మంత్రి సీతక్క తీవ్ర ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సొంత పార్టీ మహిళా ఎమ్మెల్యేలపట్లే అనుచితంగా వ్యవహరించారని అన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను ఆమె విడుదల చేశారు. మహిళా ఎమ్మెల్యేలను వెనుక నుంచి తోసిన తీరు సరికాదని సీతక్క విమర్శించారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, కోవా లక్ష్మిలను వెనుక నుంచి ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, సుధీర్‌రెడ్డి నెట్టారని సీతక్క ఆరోపించారు. గంగుల కమలాకర్ మహిళా ఎమ్మెల్యేలను వెనుక నుంచి నెట్టుకుంటూ ముందుకు వచ్చారని పేర్కొన్నారు. ఇద్దరు మహిళా ఎమ్మెల్యేల మధ్యలోకి మిగతా 2 లో..

## వివక్షత, అసమానతలు, పేదరిక నిర్మూలనకై ఉద్యమిస్తాం.

- మాకు రాజకీయంగా శాశ్వత మిత్రులు లేరు, శాశ్వత శత్రువులు లేరు.
- అక్టోబర్ 7 న అమరావతి లో 1200 మండల కమిటీల జాతీయ సదస్సు.
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు 'పద్మశ్రీ' మంద కృష్ణ మాదిగ.



హనుమకొండ సెప్టెంబర్ 09(ప్రజాక్షేత్రం):

శతాబ్దాల తరబడి భారతీయ సమాజాన్ని పట్టి పీడిస్తున్న కుల, వర్గ, మత,లింగ, వివక్షతలను నిర్మూలించడం కోసం అలాగే సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలను తొలగించడానికై మరియు పేదరిక నిర్మూలన కోసం ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలు చేపడతామని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లాలో మడికొండ లోని సత్యసాయి కన్వెన్షన్ హాల్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జాతీయ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ముందుగా మంద కృష్ణ మాదిగ కు గజమల వేసి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

అనంతరం సభ ప్రాంగణంలో ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ సదస్సును ఉద్దేశించి మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ "ఎస్సీ వర్గీకరణ కోసం చిన్న గ్రామంలో మొదలైన ఉద్యమం దేశాన్ని

మిగతా 2 లో..



## వందేమాతరంపై వార్

- పూర్తి గేయంపై కాంగ్రెస్ అభ్యంతరం
- తొలి రెండు చరణాలకే మద్దతు
- శ్రీనగర్‌లో ఒమర్, ఫరూక్ అబ్దుల్లా
- కాంగ్రెస్ తీరుపై ఎన్‌సీ అసహనం
- మిత్రపక్షాలపై షరతులేంటన్న ప్రశ్న
- కూటమి నిర్ణయాలు గౌరవించాలన్న కాంగ్రెస్
- ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం
- కాంగ్రెస్‌పై భాజపా తీవ్ర విమర్శలు
- మరో ముస్లిం లీగ్‌గా మారిందంటూ వ్యాఖ్యలు

## కేసీఆర్ క్షేమాన్నే కోరుకున్నాం

- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన కాంగ్రెస్ చీఫ్
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మరణాన్ని కాంగ్రెస్ కోరుకోలేదని స్పష్టత
- కేసీఆర్‌కు చెడు జరగాలని హరీశ్ రావు పూజలు చేశారని కవితే అన్నారు
- కేసీఆర్ కిందపడితే గ్రీన్ ఛానల్ ద్వారా వైద్యం అందించాం
- ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీకి రావాలని మేం కోరుకుంటున్నాం
- కేసీఆర్ ఫామ్‌హౌస్ దగ్గర 55 మంది సిబ్బందితో భద్రత ఏర్పాటు చేశాం
- ఎమ్మెల్సీ తాతా మధు దళిత సమాజాన్ని అవమానించేలా ప్రవర్తించారు

హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ చెడుగా ఆలోచించలేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్‌కు చెడు జరగాలని ఆయన అల్లుడు, ఎమ్మెల్యే హరీశ్ రావు పూజలు చేశారని స్వయంగా కేసీఆర్ కుమార్తె కవిత చెప్పిన విషయాన్ని ఈ సందర్భంగా మహేశ్ కుమార్ గౌడ్ గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఏ రోజూ

మిగతా 2లో..





## ఎస్సీలను బీఆర్ఎస్ అవమానిస్తోంది

- కాంగ్రెస్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం
- తెలంగాణ అసెంబ్లీ వర్షా కాల సమావేశాల మూడో రోజు వాడివేడి చర్చ
- ఎర్రవల్లిలో శుద్ధి కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ వాయిదా తీర్మానం
- ఎస్సీలు నిరసన తెలిపిన ప్రాంతాన్ని శుద్ధి చేయడంపై నిలదీత
- ఎస్సీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని మంత్రి లక్ష్మణ్ ఆరోపణ
- బీఆర్ఎస్ నేతలు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్
- రాష్ట్రం వచ్చినా ఎస్సీలపై వివక్ష కొనసాగుతోందని ఆవేదన
- స్పీకర్ ఘటనపై కూడా బీఆర్ఎస్‌కు పశ్చాత్తాపం లేదని మండిపాటు
- మంత్రి ప్రసంగానికి బీఆర్ఎస్ సభ్యుల అడ్డంకులు, నినాదాలు

హైదరాబాద్, (ప్రజా-క్షేత్రం):

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఎస్సీలను తీవ్రంగా అవమానిస్తోందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ధ్వజమెత్తారు. తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు మూడో రోజు మిగతా 2లో..



## బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్

- సెషన్ ముగిసే వరకు బీఆర్ఎస్ సభ్యులపై వేటు
- కేటీఆర్, హరీశ్‌రావు సహా 19 మంది సస్పెండ్
- శ్రీధర్‌బాబు సిఫారసుతో నిర్ణయం
- సభలో 'వియ్ వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు
- సభా కార్యకలాపాలకు అడ్డుతగిలిన బీఆర్ఎస్ సభ్యులు
- స్పెన్షన్ ప్రతిపాదించిన శ్రీధర్‌బాబు
- స్పీకర్‌ను కలిసేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నేతలు
- మార్షల్స్ అడ్డుకోవడంతో ఉద్రిక్తత
- దొరతనం పోకడలను భరించబోమన్న భట్టి



హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):

తెలంగాణ అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులపై స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే వరకు బీఆర్ఎస్‌కు చెందిన 19 మంది సభ్యులను సస్పెండ్ చేశారు. సభ ప్రారంభమైన వెంటనే బీఆర్ఎస్ సభ్యులు 'వియ్ వాంట్ జస్టిస్' అంటూ నినాదాలు చేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు సిఫారసు మేరకు స్పీకర్ ఈ సస్పెన్షన్ ప్రకటించారు. కేటీఆర్, హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, ప్రశాంత్‌రెడ్డి, మర్రిరాజశేఖర్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, విజయుడు, జగదీశ్‌రెడ్డి, అనిల్ జాదవ్, సుధీర్‌రెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, గంగుల కమలాకర్, సబితా ఇంద్రారెడ్డి, కోవా లక్ష్మి, సునీత లక్ష్మారెడ్డిని

మిగతా 2లో..

## శాంతి భద్రతలపై గవర్నర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు

- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వెల్లడి
- గవర్నర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించిన బీఆర్ఎస్ ప్రతినిధి బృందం
- రాష్ట్రంలో శాంతిభద్రతల క్షీణత, కాంగ్రెస్ పాలనా వైఫల్యాలపై ఫిర్యాదు
- వంద రోజుల్లో అమలు చేస్తామన్న 420 హామీల ఉల్లంఘనపై వివరణ
- వెయ్యి రోజులైనా అమలుకు నోచుకోని బాండ్ పేపర్ హామీలు
- రైతుబంధు నిలిపివేత, యూరియా కొరత, రైతు బీమా ఎగవేతపై ఆవేదన
- నిరుద్యోగులకు జరిగిన మోసంపై గవర్నర్‌కు పూసగుచ్చినట్లు వివరణ
- సబితా ఇంద్రారెడ్డిపై పోలీసుల దాడి, అవమానానికి సంబంధించిన ఆధారాలు అందజేత
- బాధితులపైనే దాడులు చేసి కేసులు పెట్టారంటూ నిరసన
- సీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా కేసు నమోదు కాలేదని వెల్లడి

హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):

రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర శాంతి భద్రతల సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలపై గవర్నర్‌కు పూసగుచ్చినట్లు ఫిర్యాదు చేశామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వెల్లడించారు. గవర్నర్‌తో సమావేశం మిగతా 2లో..



# కేసీఆర్ క్షేమాన్నే కోరుకున్నాం

**మొదటిపేజీ తరువాయి**

ఎవరి చెడునూ కోరుకోదని, ప్రతిపక్ష నేతకు ఇవ్వాల్సిన గౌరవాన్ని ఎల్లప్పుడూ ఇస్తుందని తేల్చిచెప్పారు.
గతంలో కేసీఆర్ బాత్‌రూమ్‌లో జారీ పడి గాయపడినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి అత్యవసర వైద్యం అందించిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు ప్రస్తావించారు. అసెంబ్లీ సమావేశాల సమయంలోనూ కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి రేవంత్ రెడ్డి ఆరా తీశారని తెలిపారు. కేసీఆర్ ఆరోగ్యంగా ఉండి అసెంబ్లీకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.
ప్రస్తుతం కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద ప్రభుత్వం 55 మంది సిబ్బందితో భారీ సెక్యూరిటీని ఏర్పాటు చేసిందని టీపీసీసీ చీఫ్ వెల్లడించారు. బీఆర్ఎస్ నేతల విమర్శలపై స్పందిస్తూ, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రేవంత్ రెడ్డికి తీవ్ర అభిమాని అని, ఆ అభిమానం తోనే కొన్ని వ్యాఖ్యలు చేసి ఉండవచ్చని వ్యాఖ్యానించారు. అదే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు ప్రవర్తించిన తీరు దళిత సమాజాన్ని తీవ్రంగా అవమానించే విధంగా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు

# వివక్షత, అసమానతలు, పేదరిక నిర్మూలనకై ఉద్యమిస్తాం.

**మొదటిపేజీ తరువాయి**

కదలించిందని అన్నారు. ముప్పై ఏళ్ల సుదీర్ఘ పోరాటం తరువాత ఉద్యమం విజయం సాధించిందని అన్నారు. ఫలితంగా నేడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు జరుగుతుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ ఫలితాలు ఇప్పుడిప్పుడే జాతికి అందుతూ విద్యా ఉద్యోగ రంగాల్లో ముందుకు సాగుతున్నామని అన్నారు. అయితే ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం కొనసాగించినప్పటికి సమాజ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులు వృద్ధులు వితంతువుల కోసం పోరాడి వారి పెన్షన్ పెంచడానికి తోడ్పడి వారి జీవితాల్లో వెలుగులు తీసుకురావడం జరిగిందని అన్నారు. ఇకపై సమాజ ప్రయోజనాల కోసం విస్తృతంగా పోరాటం చేస్తామని అన్నారు. దేశంలో కుల వివక్షత తీవ్రంగా కొనసాగుతుందని అన్నారు.దళితులు ఉన్నత స్థాయిలోకి ఎదిగిన కూడా కులవివక్షతకు, అవమానాలకు గురి కాబడుతున్నారని అన్నారు. అందువల్లనే సుప్రీం కోర్టు మాజీ చీఫ్ జస్టిస్ దళితుడైన బిఆర్ గవాయి మీద బుట్లు విసిరి దాడి చేశారని అన్నారు. అలాగే ఇటీవల కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు దళితుడైన మల్లికార్జున ఖర్గే ఉత్తరాఖండ్ లో సభ పెట్టీ ప్రసంగిస్తే కొంత కుల ఉన్మాదులు ఆ సభ ప్రాంగణాన్ని పాలతో శుద్ధి చేశారు. ఇది ఘోరమైన అవమానం అని అన్నారు. అలాగే నిన్న తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను ఉద్దేశించి కుల దురంహకర ఎమ్మెల్సీ ఘోరమైన పదం వాడి అవమనించాడని అన్నారు. ఇలాంటివి సహించరానివి అని అన్నారు. అందువల్ల దేశంలో కుల వివక్షత నిర్మూలన జరగాలని అన్నారు. కుల వ్యవస్థ రద్దు కావాలని అన్నారు. అందుకోసం భవిష్యత్తులో జాతీయ స్థాయిలో ఉద్యమం చేపడతామని అన్నారు. అలాగే మత పరమైన విద్వేషాలు తొలగి పోవాలని, లింగ వివక్షత, వర్గ వివక్షత నిర్మూలం కావాలని అన్నారు. అలాగే పేదరికం తొలగిపోవాలని నేటికీ సమస్య తీవ్రంగా ఉందని అన్నారు. సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు తొలగిపోవాలని అన్నారు. మహనీయులు గౌతమ బుద్ధుడు నుండి మొదలుకొని అంబేద్కర్ వరకు మహనీయులు కలలు కన్న నూతన సమాజ నిర్మాణమే లక్ష్యంగా ఉద్యమాన్ని ముందుకు కొనసాగిస్తామని అన్నారు. అందులో భాగంగా అక్టోబర్ 7న అమరావతిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన 1200 మండలాల నూతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి కమిటీల జాతీయ సదస్సు నిర్వహించి ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం అవుతామని అన్నారు.

# శాంతి భద్రతలపై గవర్నర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు

**మొదటిపేజీ తరువాయి**

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపిందని విమర్శించారు. వంద రోజుల్లోనే అన్ని పథకాలు అమలు చేస్తామని డిక్లరేషన్లు, అఫిడవిట్లు, బాండ్ పేపర్లు ఇచ్చి 420 హామీలతో ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినా కనీస హామీలు నెరవేర్చలేకపోయిందని స్పష్టం చేశారు.
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు విడుదల చేశామని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో రైతులకు కనీసం యూరియా కూడా దొరకడం లేదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బీమాను ఎగ్గొట్టి వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని, నిరుద్యోగులను దారుణంగా మోసం చేశారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ పార్లమెంట్‌కు నల్ల చొక్కాలు వేసుకుని వెళ్లినట్లే, తాము కూడా వెయ్యి రోజుల కాంగ్రెస్ వైఫల్య పాలనకు నిరసనగా నల్ల టీషర్టులు ధరించి అసెంబ్లీకి వెళ్లామని తెలిపారు.
అసెంబ్లీ వద్ద నిరసన తెలిపిన బీఆర్ఎస్ శాసనసభ్యులపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించారని కేటీఆర్ ఆరోపించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై పోలీసులు దాడి చేసి అవమానించిన తీరును తీవ్రంగా తప్పుపట్టిన ఆయన, దానికి సంబంధించిన పూర్తి ఆధారాలను గవర్నర్‌కు సమర్పించినట్లు చెప్పారు. తమ పార్టీ నేతలపై దాడులు చేసి, తిరిగి తమపైనే అక్రమ కేసులు బనాయించారని ఆరోపించారు. ఈ దాడులపై పోలీసు కమిషనర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ కనీసం కేసు కూడా నమోదు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# ఎస్సీలను బీఆర్ఎస్ అవమానిస్తోంది

**మొదటిపేజీ తరువాయి**

ప్రారంభమైన వెంటనే ఎర్రవల్లిలో జరిగిన శుద్ధి కార్యక్రమంపై కాంగ్రెస్ పార్టీ వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా సభలో మాట్లాడిన మంత్రి లక్ష్మణ్, ఎర్రవల్లిలో ఎస్సీ సామాజిక వర్గం నేతలు నిరసన తెలిపిన ప్రాంతాన్ని శుద్ధి చేయడం వెనుక ఉన్న అంతర్యాన్ని ప్రశ్నించారు. శుద్ధి పేరుతో ఎస్సీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా బీఆర్ఎస్ నేతలు ప్రవర్తించారని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
తెలంగాణ ప్రాంతాన్ని ఆత్మగౌరవం కోసమే పోరాడి సాధించుకున్నామని, అయితే రాష్ట్రం సిద్ధించిన తర్వాత కూడా ఎస్సీలపై వివక్ష కొనసాగడం విచారకరమని మంత్రి అడ్లూరి అన్నారు. ఎర్రవల్లిలో శుద్ధి పేరుతో బీఆర్ఎస్ నేతలు చేసిన హేయమైన చర్యకు ఏం సమాధానం చెబుతారని ఆయన సభ ముఖంగా నిలదీశారు. ఈ వివక్షపూరిత చర్యపై బీఆర్ఎస్ నేతలు వెంటనే బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే గతంలో స్పీకర్ విషయంలో జరిగిన ఘటనపై కూడా బీఆర్ఎస్ నాయకుల్లో ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆయన విమర్శించారు.
మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రసంగిస్తున్న సమయంలో బీఆర్ఎస్ శాసనసభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన మాటలకు అడుగడుగునా అడ్డు తగులుతూ సభలో నిరసనకు దిగారు. 'వియ్ వాంట్ జస్టిస్' అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ అసెంబ్లీని హోరెత్తించారు. బీఆర్ఎస్ సభ్యుల గోల మధ్యనే మంత్రి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ బీఆర్ఎస్ తీరును తప్పుపట్టారు.

# రైల్వే ప్రాజెక్టులకు కేంద్ర కేబినెట్ గ్రీన్ సిగ్నల్

- **దేశంలో 7 కారిడార్లలో మల్టీ ట్రాకింగ్ పనులకు కేబినెట్ ఆమోదం**
- **రూ.10,783 కోట్ల వ్యయంతో ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం**
- **5 రాష్ట్రాలు, 14 జిల్లాల మీదుగా సాగనున్న మల్టీ ట్రాకింగ్ లైన్లు**
- **అరకోణం-రేణిగుంట సెక్షన్‌లో 3, 4 లైన్ల నిర్మాణానికి ఆమోదముద్ర**
- **ఘట్‌కేసర్-కాజీపేట మధ్య రద్దీ తగ్గించేందుకు 4వ లేన్ నిర్మాణం**
- **సుమారు 300 కిలోమీటర్ల మేర కొత్తగా పెరగనున్న రైల్వే లైన్ సామర్థ్యం**
- **సరుకు రవాణా వేగవంతంతో పాటు ప్రయాణికుల నిరీక్షణ సమయం తగ్గుదల**
- **నిర్మాణం ద్వారా భారీగా పరోక్ష, ప్రత్యక్ష ఉపాధి అవకాశాల లభ్యత**

**న్యూఢిల్లీ, (ప్రజాక్షేత్రం):**

దేశవ్యాప్తంగా రైల్వే నెట్‌వర్క్‌ను ఆధునీకరించడంతో పాటు ప్రధాన మార్గాల్లో రద్దీని తగ్గించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్, ఏడు అత్యంత ప్రాధాన్యత కలిగిన కారిడార్లలో నాలుగు లేన్ల నిర్మాణానికి ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు మొత్తం రూ.10,783 కోట్ల అంచనా వ్యయంతో మూడు భారీ మల్టీ ట్రాకింగ్ రైల్వే ప్రాజెక్టులను చేపట్టనున్నట్లు కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటనలో వెల్లడించింది. ఈ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు దేశంలోని 5 రాష్ట్రాల పరిధిలోని 14 జిల్లాలను కవర్ చేస్తూ రూపుదిద్దుకోనున్నాయి.
తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఈ కేబినెట్ నిర్ణయంతో రైల్వే మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడనున్నాయి. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతాన్ని తమిళనాడుతో అనుసంధానించే అరకోణంరేణిగుంట సెక్షన్ మధ్య 3వ, 4వ లేన్ల నిర్మాణానికి కేబినెట్ అనుమతి ఇచ్చింది. అదేవిధంగా తెలంగాణలోని ప్రధాన రైల్వే మార్గమైన ఘట్‌కేసర్‌కాజీపేట సెక్షన్ మధ్య విపరీతమైన రైళ్ల రద్దీని నివారించడానికి నాలుగో లేన్ (4th Line) నిర్మించనున్నారు. ఈ ట్రాకింగ్ పనుల ద్వారా సరుకు రవాణా రైళ్లతో పాటు ప్యాసింజర్, ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిర్వహణ అత్యంత వేగవంతం కానుంది.
ఈ మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టుల వల్ల రైల్వే నెట్‌వర్క్ సామర్థ్యం పెరగడమే కాకుండా, బొగ్గు, సిమెంట్, ధాన్యం వంటి అత్యవసర సరుకుల రవాణా వేగవంతమవుతుంది. అలాగే లాజిస్టిక్ వ్యయం తగ్గి, వస్తువుల సరఫరా మరింత సరళంగా మారుతుంది. ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో వేలాది మందికి పరోక్ష, ప్రత్యక్ష ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. పర్యావరణ పరిరక్షణ దృష్టి దృష్ట్యా కూడా ఇంధన వినియోగం తగ్గి, కార్బన్ ఉద్గారాలు గణనీయంగా తగ్గుతాయని కేంద్రం తెలిపింది.

# తెలంగాణలో బీజేపీదే అధికారం

- **ఉత్తర్‌ప్రదేశ్ తర్వాత తెలంగాణపై బీజేపీ ఫోకస్**
- **కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉంది**
- **ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడండి**
- **బీజేపీ శ్రేణులకు బండి సంజయ్ కీలక పిలుపు**
- **పోలీసు కేసులకు భయపడొద్దని స్పష్టీకరణ**
- **109 కేసులున్నా వెనక్కి తగ్గనన్న బండి**
- **గడప గడపకు వెళ్లాలని కార్యకర్తలకు సూచన**

**హైదరాబాద్, (ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో బీజేపీ గెలుపును ఎవరూ ఆపలేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని చెప్పారు. భద్రాచలంలో బీజేపీ నేతలు, కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
ఉత్తర్‌ప్రదేశ్ ఎన్నికల తర్వాత బీజేపీ అధిష్ఠానం టార్గెట్ తెలంగాణేనని బండి సంజయ్ తెలిపారు. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. ప్రజల్లోకి వెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
కేసీఆర్ పాలనలో బీజేపీ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని బండి సంజయ్ అన్నారు. రజాకార్ల పాలన కంటే ఘోరమైన కేసీఆర్ పాలనలో బీజేపీ కార్యకర్తలు పోరాడారని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాకు చెందిన ఓ మంత్రి బీజేపీ కార్యకర్తపై అక్రమ కేసులు పెట్టి వేధించారని ఆరోపించారు.
ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఓ మంత్రి ఢిల్లీకి మూటలు పంపుతున్నారని బండి సంజయ్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో చర్చకు దారితీశాయి. అయితే ఆ మంత్రి పేరు, ఆరోపణలకు సంబంధించిన మరిన్ని వివరాలను ఆయన వెల్లడించలేదు.
కాంగ్రెస్ ప్రభుత్వంపైనా బండి సంజయ్ తీవ్ర విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో అందిస్తున్న ఇళ్లు, సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటోందని విమర్శించారు. కేంద్రం అందిస్తున్న సహకారాన్ని ప్రజలకు వివరించాలని బీజేపీ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేయాలని సూచించారు.
పోలీసు కేసులకు కార్యకర్తలు భయపడొద్దని బండి సంజయ్ అన్నారు. తనపై 109 కేసులు ఉన్నా వెనకడుగు వేయడం లేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఇక యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు.
గడప గడపకు బీజేపీ కార్యకర్తలు వెళ్లాలని బండి సంజయ్ సూచించారు. ప్రతి ఇంటికీ వెళ్లి పార్టీ విధానాలను ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.
దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం నాలుగు రాష్ట్రాలకే పరిమితమైందని బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని చెప్పారు. ఈ పరిస్థితిని బీజేపీకి అనుకూలంగా మార్చుకోవాలని కార్యకర్తలకు సూచించారు.
తెలంగాణలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని బండి సంజయ్ మరోసారి స్పష్టం చేశారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని పార్టీ శ్రేణులు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.భద్రాచలం సమావేశంలో బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో బీజేపీ దూకుడును సూచిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటాన్ని మరింత పెంచాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. గత బీఆర్ఎస్ పాలనను కూడా టార్గెట్ చేశారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని పార్టీ

# మహిళా ఎమ్మెల్యేలను తోసేసింది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే

**మొదటిపేజీ తరువాయి**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఎందుకు వచ్చారని సీతక్క ప్రశ్నించారు. అలా చొరబడాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. మహిళా ఎమ్మెల్యేలను ముందుకు పంపిన తర్వాతే ఇతర నేతలు రావాల్సిందని అన్నారు.
కోవా లక్ష్మి, సబితా ఇంద్రారెడ్డిపై సొంత పార్టీ ఎమ్మెల్యేలే అనుచితంగా వ్యవహరించారని సీతక్క విమర్శించారు. నవీన్‌రెడ్డి నెట్టుకుంటూ వెళ్లిన సమయంలో మహిళా ఎమ్మెల్యేలు ఆందోళన వ్యక్తం చేశారని తెలిపారు.
మహిళా ఎమ్మెల్యేలను వెనుక నుంచి తోసిన గంగుల కమలాకర్, సుధీర్‌రెడ్డి తీరును సీతక్క తీవ్రంగా తప్పుబట్టారు. ఈ ఘటనను కీచకపర్వంగా అభివర్ణించారు. మహిళా ప్రజాప్రతినిధుల పట్ల కనీస గౌరవం ఉండాలని సూచించారు.
అయితే ఘటనపై బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలు కూడా పోలీసులపై ఆరోపణలు చేశారు. పోలీసులు తమతో దురుసుగా ప్రవర్తించారని, తమను తోశారని వారు ఆరోపించారు. దీంతో అసెంబ్లీ గేటు వద్ద జరిగిన ఘటనపై అధికార, ప్రతిపక్షాల మధ్య ఆరోపణలు కొనసాగుతున్నాయి.

# బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్

సస్పెండ్ చేశారు.
సభ ప్రారంభమైన వెంటనే బీఆర్ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. సభా కార్యకలాపాలకు అడ్డుతగిలారు. దీంతో వారిని సస్పెండ్ చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు ప్రతిపాదించారు. అనంతరం స్పీకర్ సస్పెన్షన్ నిర్ణయాన్ని ప్రకటించారు.
సస్పెన్షన్ అనంతరం బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్‌ను కలిసేందుకు వెళ్లారు. అయితే వారిని మార్షల్స్ అడ్డుకున్నారు. దీంతో అసెంబ్లీ ప్రాంగణంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.
మరోవైపు బీఆర్ఎస్ తీరుపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మండిపడ్డారు. సభాపతిని అవమానించేలా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని కోరారు.
బీఆర్ఎస్ నేతల తీరును ప్రభుత్వం సంయమనంతో భరిస్తోందని భట్టి అన్నారు. దొరతనం పోకడలను భరించడానికి తెలంగాణ సిద్ధంగా లేదని స్పష్టం చేశారు. బలహీనవర్గాలు, దళితులు, గిరిజనులకు న్యాయం జరగాల్సి ఉందని పేర్కొన్నారు.

# వందేమాతరంపై వార్

- **పూర్తి గేయంపై కాంగ్రెస్ అభ్యంతరం**
- **తొలి రెండు చరణాలకే మద్దతు**
- **శ్రీనగర్‌లో ఒమర్, ఫరూక్ అబ్దుల్లా**
- **కాంగ్రెస్ తీరుపై ఎన్‌సీ అసహనం**
- **మిత్రపక్షాలపై షరతులేంటన్న ప్రశ్న**
- **కూటమి నిర్ణయాలు గౌరవించాలన్న కాంగ్రెస్**
- **ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం**
- **కాంగ్రెస్‌పై భాజపా తీవ్ర విమర్శలు**
- **మరో ముస్లిం లీగ్‌గా మారిందంటూ వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ, (ప్రజాక్షేత్రం):**

జాతీయ గేయం 'వందేమాతరం'ను పూర్తిగా ఆలపించే అంశం ఇండియా కూటమిలో మరోసారి విభేదాలకు దారితీసింది. కాంగ్రెస్, జమ్మూ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య మాటల యుద్ధం మొదలైంది. పూర్తి వందేమాతరం ఆలపించడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేయడంతో వివాదం రాజుకుంది. శ్రీనగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పూర్తి వందేమాతరం ఆలపించే వరకు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా సహా పలువురు నిల్చొని ఉన్నారు. దీనికి సంబంధించిన వీడియోను కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ సోషల్ మీడియాలో షేర్ చేశారు.
పూర్తి వందేమాతరం ఆలపించడంపై కాంగ్రెస్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పటివరకు పాడుతున్న విధంగానే గేయంలోని తొలి రెండు చరణాలను మాత్రమే ఆలపించాలన్న తమ డిమాండ్‌కు నేషనల్ కాన్ఫరెన్స్ నేతలు మద్దతు ఇవ్వాలని కోరింది.
కాంగ్రెస్ అభ్యంతరంపై నేషనల్ కాన్ఫరెన్స్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న తమపై కాంగ్రెస్ షరతులు విధించే అధికారం లేదని స్పష్టం చేసింది. తమ భావజాలాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని తెలిపింది.ఇదే సమయంలో కాంగ్రెస్‌నేతకపిల్‌సింగ్‌స్పందించారు.ఒమర్ అబ్దుల్లా,ఫరూక్‌అబ్దుల్లాఇండియాకూటమిలో భాగస్వాములని గుర్తుచేశారు. కూటమి భాగస్వాములుగా కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాలను వారుగౌరవించాలని అన్నారు.దీంతోకాంగ్రెస్, నేషనల్‌కాన్ఫరెన్స్‌నేతలమధ్యమాటలయుద్ధం మరింత ముదిరింది. వందేమాతరం ఆలాపన అంశం కూటమి పార్టీల మధ్య విభేదాలను బయటపెట్టింది.

**భాజపా విమర్శలు**

వందేమాతరాన్ని పూర్తిగా ఆలపించడాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడంపై భాజపా విమర్శలు చేసింది. కాంగ్రెస్ కొత్త ముస్లిం లీగ్‌గా మారిందనడానికి ఆ పార్టీ వైఖరే నిదర్శనమని పేర్కొంది.వందేమాతరం విషయంలో కాంగ్రెస్ ఏకాకిగా నిలిచిపోయిందని భాజపా విమర్శించింది. జాతీయ గేయానికి సంబంధించిన అంశంపై కాంగ్రెస్ వైఖరిని ఆ పార్టీ తప్పుబట్టింది. ఇలా వందేమాతరం ఆలాపన అంశం కాంగ్రెస్, నేషనల్ కాన్ఫరెన్స్ మధ్య రాజకీయ విభేదాలకు కొత్త కారణంగా మారింది. ఇప్పటికే పలు అంశాల్లో భిన్న వైఖరులు వ్యక్తం చేస్తున్న కూటమి పార్టీల మధ్య ఈ వివాదం మరింత చర్చకు దారితీసింది.

# మహిళా సమాఖ్య అభివృద్ధి కృషి చేయాలి

- **డిపిఎం ఐబి, నర్సింలు.**

**తాండూర్, సెప్టెంబర్, 9, (ప్రజాక్షేత్రం )**

మహిళా సమైక్య అభివృద్ధికి గ్రామ సంఘాలు కృషిచేయాలని డిపిఎం ఐబి నర్సింలు అన్నారు, బుధవారం తాండూర్ మహిళా సమాఖ్య 20.వ వార్షికోత్సవ సర్వే సభ్య సమావేశం మహిళా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిపిఎంఐబి నర్సింలు మాట్లాడుతూ, గ్రామ సంఘాలు అభివృద్ధి చెందినప్పుడే మహిళా సమాఖ్య అభివృద్ధి చెందుతుందన్నారు, గత 25, 26.సంవత్సరానికి గాను మండలంలో 34,కోట్ల బ్యాంకు రుణాలు ఇవ్వవలసి ఉండగా 36,కోట్ల బ్యాంకు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు, సిఐఎఫ్ కింద 80, లక్షల రుణాలు మంజూరు చేశారన్నారు,శ్రీనిధి, 1.కోటి 50 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు, వీటితోపాటు వికాలాంగులు, షోర బాలికలు, నూతన సంఘాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, ఇచ్చిన రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా కృషి చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపిఎం, బాలయ్య, గ్రామ సంఘాల అధ్యక్షులు, సీసీలు సిబ్బంది పాల్గొన్నారు.



# గణేష్ మండపాల నిర్వాహకులు నవరాత్రులను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

- **చేవెళ్ళ జోన్ డిసిపి ఐపీఎస్ యోగేష్ గౌతమ్**

**చేవెళ్ళ సెప్టెంబర్ 9: ప్రజా- క్షేత్రం**



గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని చేవెళ్ళ జోన్ పరిధిలో గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని డిసిపి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, విగ్రహం ఎత్తు, నిమజ్జనం తేదీ, ప్రదేశం తదితర పూర్తి వివరాలను తెలంగాణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని పోలీస్ ప్రోటోకాల్ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసుకుని అనుమతులు పొందాలని, మండపం ఏర్పాటుకు సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా మండపాలను ఏర్పాటు చేయడంతో పాటు, విద్యుత్ శాఖ అనుమతితోనే విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని, షార్ట్‌సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన విద్యుత్ వైరింగ్, తగిన ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, అగ్నిమాపక సిలిండర్లు, ముందస్తు జాగ్రత్తగా నీటి బకెట్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మండపాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, కమిటీ సభ్యులు, బాధ్యత వహించే వ్యక్తుల పేర్లు, ఫోన్ నంబర్లతో కూడిన వివరాలను ప్రదర్శించాలని, మండపంలో 24 గంటలు ఒక వాలంటీర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని, అపరిచిత వ్యక్తులు లేదా అనుమానాస్పద వస్తువులు, బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని డీసీపీ సూచించారు. శబ్ద కాలుష్యాన్ని నియంత్రిస్తూ వృద్ధులు, విద్యార్థులు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పరిమిత శబ్దంతో సౌండ్ సిస్టమ్ వినియోగించాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి పది గంటల తర్వాత లౌడ్‌స్పీకర్లను వినియోగించరాదని, మండపాల వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలు ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. రహదారులను బ్లాక్ చేసేలా మండపాలు ఏర్పాటు చేయకూడదని ,ప్రతి మండపంలో తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలని, పోలీసు అధికారులు తనిఖీకి వచ్చినప్పుడు అందులో వివరాలు నమోదు చేసి సంతకం చేస్తారని తెలిపారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు నిర్వాహకులు పోలీసుల సూచనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించాలని, చేవెళ్ళ జోన్ పోలీసుల తరఫున అవసరమైన బందోబస్తు, పూర్తిస్థాయి సహకారం అందిస్తామని, నిర్వాహకులు కూడా పోలీసులకు సహకరించాలని డీసీపీ యోగేష్ గౌతమ్, ఐపీఎస్ గ కోరారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ ఏసీపీ కిషన్ గౌడ్ మొయినాబాద్ సీఐ మల్లికార్జున్ రెడ్డి, శంషాబాద్ సీఐ, చేవెళ్ళసీఐ , శంకర్పల్లి సీఐ , ఎస్ఐలు, చేవెళ్ళ జోన్ పరిది లో గల గణేష్ మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం

**పోతంగల్ , సెప్టెంబర్09(ప్రజాక్షేత్రం):**

పోతంగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు మాదకద్రవేయులకు దూరంగా ఉండేందుకు వారితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జ్యోతి బెహన్ జీ మాట్లాడుతూ... పిల్లలకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, విద్యార్థుల్లో కలిగే చెడు వ్యసనాలు గురించి వివరించారు. ఈరోజుల్లో విద్యార్థుల్లో ఉన్న చెడు వ్యసనాలే పిల్లల జీవితాలని నాశనం చేస్తున్నాయని చెప్పారు. విద్యార్థులు తల్లితండ్రుల పట్ల ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని కోల్పోతున్నారని బ్రహ్మకుమారి జ్యోతి బెహన్ జీ తెలిపారు . అందరి పట్ల ప్రేమ గౌరవంతో నడుచుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. డ్రగ్స్, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని సూచించారు. నాశముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 10 కోట్ల మందిని మత్తు పదార్థాలకు దూరంగా ఉంచడమే తమ లక్ష్యం అని చెప్పారు. విద్యార్థులు చేసిన ప్రతిజ్ఞ కు అనుగుణంగా జీవితంలో ఎవరు కూడా మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదని మా దగ్గరకు దూరంగా ఉండి పదిమందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంఈఓ సాయిలు , టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.




## స్పీకర్‌ను అవమానిస్తే సహించం

- **తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిలను వెంటనే బర్తరఫ్ చేయాలి**
- **దళిత స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై రాజ్యాంగబద్ధంగా చర్యలు తీసుకోవాలి**
- **కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్**

**వనపర్తి, సెప్టెంబర్ 9 ప్రజాక్షేత్రం:**

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిలపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. వారిని వెంటనే పదవుల నుంచి తొలగించాలని కోరారు. ఈ మేరకు బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో సంఘీభావ ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు ప్రతీకగా ఉన్న శాసనసభలో నియమావళిని ఉల్లంఘించేలా వ్యవహరించడం సరికాదన్నారు. మహిళా పోలీసుల పట్ల అనుచితంగా వ్యవహరించిన తీరు ప్రజలు చూశారని పేర్కొన్నారు. స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డిల శాసనమండలి సభ్యత్వాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**కేసీఆర్‌పై విమర్శలు**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని వెంకటేష్ సూచించారు. పదవుల్లో ఉన్న సమయంలో పొందిన జీతభత్యాలపై కూడా ఆయన ప్రశ్నలు సంధించారు. వనపర్తి జిల్లా కేంద్రం నుంచే బీఆర్ఎస్ నాయకుల తీరును ప్రజల్లో ఎండగడతామని అన్నారు.

రాజ్యాంగబద్ధంగానే తమ పోరాటం కొనసాగుతుందని, దళిత స్పీకర్‌ను అవమానించే వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ సహించబోదని స్పష్టం చేశారు. స్పీకర్‌పై వ్యాఖ్యలు చేసిన వారిపై ఎలాంటి జాప్యం లేకుండా చట్టపరమైన, రాజ్యాంగబద్ధమైన చర్యలు తీసుకోవాలని కోరారు. దళిత సమాజం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి అండగా ఉంటుందని పేర్కొన్నారు.

ధర్నాలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుపతయ్య, ప్రధాన కార్యదర్శి ఐ.సత్యరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ మధుసూదన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అత్తం రవికుమార్, మండల అధ్యక్షులు వెంకటస్వామి, నరహరి, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు జానకిరాములు, శ్రీను, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరి, సురేష్‌కుమార్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు విశ్వంబాబు, మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## బి ఆర్ ఎస్ పార్టీ వల్లే పోతంగల్ మండలం ఏర్పడింది

- **పోతంగల్ మండల నాయకులు మండల పదవులు అనుభవిస్తున్నారంటే అందుకు బీఆర్ఎస్ పార్టే కారణం**
- **బిఆర్ఎస్ సభ సక్సెస్ అవడం తట్టుకోలేక కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి బురద జల్లుతున్నారు**

**పోతంగల్ సెప్టెంబర్ 09 (ప్రజాక్షేత్రం):**

గత పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలోనే పోతంగల్ నూతన మండలం ఏర్పడిందని పోతంగల్ మండల కాంగ్రెస్ నాయకులు మర్చిపోవద్దని పోతంగల్ మండలం ఏర్పడడం వల్లే ఈరోజు కాంగ్రెస్ నాయకులు మండల పదవులు అనుభవిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ పోతంగల్ మండల అధ్యక్షుడు సూదం నవీన్ అన్నారు.పోతంగల్ మండల కేంద్రంలో బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించి నాయకులు మాట్లాడుతూ... పోతంగల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమం సక్సెస్ అవ్వటం తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి బురద జల్లే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో నూతన మండలం గా పోతంగల్ ఏర్పడడంతోనే ప్రస్తుతం మాట్లాడుతున్న నాయకులందరికీ మండల పదవులు వచ్చాయని చెప్పారు. పోచారంపై మాట్లాడిన వ్యాఖ్యలకు బాజిరెడ్డి క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతున్నట్లు చెప్పారు . గతంలో బాజిరెడ్డి గోవర్ధన్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పోతంగల్ నుండి మహారాష్ట్రకు వెళ్లేందుకు మందిర నదిపై బ్రిడ్జి కట్టడం వల్లే మహారాష్ట్ర నుండి పోతంగల్ కు రాకపోకలు పెరిగి పోతంగల్ అభివృద్ధి చెందిందని పోతంగల్ అభివృద్ధికి ముఖ్య కారణం బాజిరెడ్డి గోవర్ధన్ అని అన్నారు. తాము ఎవరిపై వ్యక్తిగత విమర్శలు చేయదలచుకోలేదని రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపుమేరకు ప్రతి మండలంలో కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమం విజయవంతం అవ్వడంతో తట్టుకోలేక కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తెల్ల రవికుమార్, మోరే కిషన్, ఆరిఫ్, వీరు, గణేష్, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.



# ఒకే పేర్లతో.. ఒకరి కళ్యాణ లక్ష్మి చెక్కు మరొకరికి

- **ఒకే పేర్లతో.. ఒకరి చెక్కు మరొకరికి!**
- **కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో గందరగోళం**
- **మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న అసలైన లబ్ధిదారులు**
- **డబ్బులు తిరిగి ఇప్పించి న్యాయం చేస్తామన్న తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్**

**పెద్దేముల్, సెప్టెంబర్ 09 (ప్రజాక్షేత్రం)**

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన ఆర్థిక సహాయ చెక్కుల పంపిణీలో రెవెన్యూ సిబ్బంది చేసిన తప్పిదం కారణంగా ఒకరి చెక్కును మరొకరికి అందించిన ఘటన పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.ఇద్దరు లబ్ధిదారుల పేర్లు ఒకేలా ఉండటంతో గుర్తింపు వివరాలను సరిగా పరిశీలించకుండానే చెక్కు పంపిణీ చేసినట్లు అధికారులు గుర్తించారు. దీంతో అసలైన లబ్ధిదారులు గత మూడు నెలలుగా తమకు రావాల్సిన ఆర్థిక సాయం కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

పెద్దేముల్ మండలం పాషాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రాంసింగ్ తండాకు చెందిన రాథోడ్ శాంతిబాయి, గేమ్యా దంపతులు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారు.వీరి 3వ కుమార్తె రాథోడ్ సునీతకు గత ఏడాది మే 18న వివాహం జరిపించారు.అనంతరం ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఆర్థిక సాయం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు.ఈ క్రమంలో జూన్ 4, 2026న తాండూరు ఎమ్మెల్యే కొంతమంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మిగిలిన లబ్ధిదారులకు పెద్దేముల్ రెవెన్యూ అధికారులు చెక్కులు అందజేశారు. అయితే రాంసింగ్ తండాకు చెందిన రాథోడ్ శాంతిబాయి పేరుతో ఉన్న చెక్కును, అదే పేరుతో అనగా రాథోడ్ శాంతా బాయి పేరుతో ఉన్న మరో లబ్ధిదారురాలికి అధికారులు అందజేసినట్లు బాధిత కుటుంబం ఆరోపిస్తోంది.



**మూడు నెలలుగా ఎదురుచూపులు**

తమకు రావాల్సిన చెక్కు అందకపోవడంతో రాథోడ్ శాంతిబాయి, గేమ్యా దంపతులు పలుమార్లు పెద్దేముల్ రెవెన్యూ కార్యాలయాన్ని సంప్రదించారు. అయినప్పటికీ చెక్కు అందలేదు. దీంతో తాండూరు ఆర్డీఓ కార్యాలయాన్ని సంప్రదించగా, రికార్డుల ప్రకారం తమకు ఇప్పటికే చెక్కు జారీ అయినట్లు అధికారులు తెలిపారు.దీంతో అనుమానం వచ్చిన లబ్ధిదారులు బ్యాంకు స్టేట్‌మెంట్‌ను పరిశీలించగా, తమ పేరుతో మంజూరైన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సొమ్ము వేరే ఆమె ఖాతా ద్వారా డ్రా అయిన విషయం వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు.ఈ విషయాన్ని పెద్దేముల్ రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అసలు విషయం బయటపడింది.

**పేర్లు ఒకేలా ఉండటంతో జరిగిన తప్పిదం**

ఇద్దరు లబ్ధిదారుల పేర్లు ఒకేలా ఉండటంతో గుర్తింపు వివరాలను పూర్తిగా పరిశీలించకుండానే ఒకరి చెక్కును మరొకరికి అందించినట్లు రెవెన్యూ అధికారులు గుర్తించారు.చెక్కు పొందిన లబ్ధిదారురాలు ఇప్పటికే పలుమార్లు బ్యాంకు నుంచి నగదు డ్రా చేసుకున్నట్లు బాధితులు చెబుతున్నారు.

ఈ విషయంపై అసలైన లబ్ధిదారులు తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించగా, అధికారులు జరిగిన తప్పిదాన్ని వివరించి, చెక్కు సొమ్ము తీసుకున్న వారి నుంచి డబ్బులు తిరిగి ఇప్పించి అసలైన లబ్ధిదారులకు అందజేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

**త్వరగా న్యాయం చేయాలని వేడుకోలు**

తమ కుటుంబం పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉందని, వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ తమ ఆడపిల్లల వివాహాల కోసం లక్షల రూపాయలు అప్పులు చేశామని రాథోడ్ శాంతిబాయి, గేమ్యా దంపతులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం అందించే కళ్యాణ లక్ష్మి సాయం తమలాంటి పేద కుటుంబాలకు ఎంతో కీలకమని, ఇప్పటికే మూడు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామని తెలిపారు.తమకు రావాల్సిన కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ సొమ్మును వీలైనంత త్వరగా ఇప్పించి న్యాయం చేయాలని రెవెన్యూ అధికారులను వేడుకున్నారు.

**పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ వివరణ**

ఈ ఘటనపై పెద్దేముల్ మండల తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ ను వివరణ కోరగా....

కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారుల పేర్లు ఒకేలా ఉండటంతో రెవెన్యూ క్రింది స్థాయి సిబ్బంది పొరపాటున ఒకరి చెక్కును మరొకరికి అందజేశారని తెలిపారు.విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే అసలైన లబ్ధిదారులతో మాట్లాడినట్లు చెప్పారు. చెక్కు సొమ్ము తీసుకున్న వారి నుంచి డబ్బులు తిరిగి ఇప్పించి నిజమైన లబ్ధిదారులకు అందజేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి వారికి న్యాయం చేస్తామని తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్ స్పష్టం చేశారు.



# గడపగడపకు శ్రీమంతం

**తాండూర్, సెప్టెంబర్, 9 (ప్రజాక్షేత్రం )**

గర్భిణీ మహిళలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో కంజర్ల విజయలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'గడప గడపకు శ్రీమంతం' కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం తాండూర్ మండలంలోని అల్లాపూర్, సంకిరెడ్డిపల్లి, అంతారం తండా, గ్రామాల్లో గర్భిణీ మహిళల ఇళ్లకు ఫౌండేషన్ చైర్‌పర్సన్ కంజర్ల విజయలక్ష్మి వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరించి శ్రీమంతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షిస్తూ గర్భిణీలను ఆశీర్వదించారు. ప్రతి తల్లి ముఖంలో చిరునవ్వు చూడాలి ప్రతి బిడ్డ ఆరోగ్యంగా పుట్టాలి. మహిళల సంతోషమే మా ఫౌండేషన్ లక్ష్యం, అని విజయలక్ష్మి తెలిపారు. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలుస్తూ గ్రామ గ్రామాన, గడప గడపకు ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.



## అసెంబ్లీ ముట్టడిలో గాయపడిన శ్రీకాంత్‌కు ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి పరామర్శ

**మొయినాబాద్, సెప్టెంబరు 9 (ప్రజా క్షేత్రం):**

ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఇటీవల బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో పోలీసుల లాఠీచార్జిలో గాయపడిన బీజేవైఎం కార్యకర్త షాపురం శ్రీకాంత్‌ను చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్‌రెడ్డి పరామర్శించారు. చేతికి గాయమైనప్పటికీ ఉద్యమంలో పాల్గొని ప్రభుత్వ దృష్టికి విద్యార్థుల సమస్యలను తీసుకెళ్లేందుకు పోరాడటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సన్వల్లి ప్రభాకర్‌రెడ్డి, కుండే శ్రీశైలం, జిల్లా ప్రధాన కార్యదర్శి బంటు జ్ఞానేశ్వర్‌రెడ్డి, రెడ్డిపల్లి సర్పంచ్ షాపురం రాజు, కుద్బుద్దీన్‌గూడ సర్పంచ్ మహ్మద్ పాషా, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీతో ఏసిపి బాల గంగి రెడ్డి సమావేశం

- **గౌరవప్రద వృత్తుల వైపు అడుగులు వేయండి**
- **చట్టబద్ధ జీవనమే గౌరవానికి బాట!**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 (ప్రజాక్షేత్రం)**

ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులు సమాజంలో గౌరవప్రదంగా జీవిస్తూ స్వయం సమృద్ధి సాధించాలని కుత్బుల్లాపూర్ డివిజన్ ఏసీపీ బాల గంగి రెడ్డి సూచించారు. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులతో ఆయన సమావేశమై వారి సమస్యలు, పరిస్థితులపై పరస్పరం మాట్లాడారు.

ఈ సందర్భంగా గృహప్రవేశాలు, షాపుల ప్రారంభోత్సవాలు, పండుగలు, ఇతర మతపరమైన కార్యక్రమాల సమయంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బులు డిమాండ్ చేయడం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడవద్దని ఏసీపీ సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

మరోవైపు ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ పోలీస్‌తో పాటు ఇతర ప్రభుత్వ విభాగాల్లో అందుబాటులోకి వస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉంటూ సమాజానికి ఉపయోగపడే వృత్తులను ఎంచుకోవాలని ఏసీపీ పిలుపునిచ్చారు. ఆత్మగౌరవంతో జీవిస్తూ స్వయం సమృద్ధి సాధించడంతో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.

ఈ సమావేశంలో జీడిమెట్ల పీఎస్ ఎస్ హెచ్ఓ కె. రవి కుమార్, సెక్టార్ ఎస్ఐలు ప్రేమ్ సాగర్, శ్రీనివాస్, శ్యామ్ బాబు, రామచంద్రయ్య తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బస్సు చక్రాల కింద విద్యార్థి కాలు

- **షాబాద్ బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సు ప్రమాదం.. 8వ తరగతి విద్యార్థికి తీవ్ర గాయాలు**

**షాబాద్, సెప్టెంబరు 9 (ప్రజాక్షేత్రం):**

షాబాద్ బస్టాండ్‌లో బుధవారం సాయంత్రం ఆర్టీసీ బస్సు ప్రమాదంలో ఎనిమిదో తరగతి విద్యార్థి జశ్వంత్ తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. సాయంత్రం 5.34 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. అంతారం గ్రామానికి చెందిన జశ్వంత్ షాబాద్ మోడల్ స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నాడు. పాఠశాల ముగిసిన అనంతరం బస్టాండ్‌లో ఉండగా.. రేగడిచిలుకమర్రి వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ముందుకు కదిలింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు బస్సు చక్రం విద్యార్థి కాలుపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయమైంది. ఎముక విరిగినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. తోటి విద్యార్థులు, స్థానికులు వెంటనే అతడిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నాడు.

**అస్తవ్యస్త ట్రాఫిక్‌పై ఆగ్రహం**

షాబాద్ బస్టాండ్ పరిసరాల్లో తరచూ ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలను ఇష్టానుసారంగా నిలిపివేయడంతో బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. బస్సులు వచ్చే సమయంలో విద్యార్థులు, ప్రయాణికులు రహదారి పక్కన గుమిగూడటంతో ప్రమాదాల ముప్పు పెరుగుతోందన్నారు.

**భద్రతా చర్యలు చేపట్టాలి**

బస్టాండ్‌లో నోపార్కింగ్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, బస్సుల రాకపోకలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. రద్దీ సమయాల్లో ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని విజ్ఞప్తిచేస్తున్నారు.బస్సులు బస్టాండ్‌లోకి వచ్చేటప్పుడు, బయటకు వెళ్లేటప్పుడు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులు, వృద్ధులు, మహిళలు అధికంగా ఉండే వేళ వేగాన్ని నియంత్రించాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆర్టీసీ,పోలీసు, పంచాయతీ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.





# హెచ్.పి.వి వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమం

**కోటగిరి,సెప్టెంబర్ 09(ప్రజాక్షేత్రం):**

అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోటగిరి మండలం లో ని జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యార్థులకు హెచ్.పి.వి వ్యాక్సిన్ పై బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించబడుతున్న హెచ్.పి.వీ వ్యాక్సిన్ విద్యార్థులకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందో వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ప్రిన్సిపల్ శ్రీనివాస రావు, టీచర్స్, ఉమ్మడి నిజామాబాద్,కామారెడ్డి జిల్లాల అల్లు అర్జున్ ఫ్యాన్స్ అసోసియేషన్ సెక్రెటరీ శ్రీను మెంబర్స్ శ్రీకాంత్, కుమార్,దినేష్, నితిన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.





# మదనాపూర్‌లో ఎస్పీ తనిఖీ..

- **నిమజ్జన ఏర్పాట్లపై ఆరా**
- **చిన్న ఘటన పెద్ద సమస్యగా మారకుండా అప్రమత్తంగా ఉండాలి**
- **గణేష్ నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ సునితారెడ్డి**
- **సామాజిక మాధ్యమాల్లో వదంతులు వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు**

**వనపర్తి, సెప్టెంబర్ 9 (ప్రజాక్షేత్రం):**

గణేష్ నిమజ్జనోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ముందస్తు భద్రతా చర్యలు పటిష్ఠంగా చేపట్టాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునితారెడ్డి అధికారులను ఆదేశించారు. చిన్నపాటి ఘటన సైతం పెద్ద సమస్యగా మారకుండా ముందుగానే గుర్తించి నివారించాలని సూచించారు. ప్రజలకు పోలీస్ శాఖపై మరింత నమ్మకం కలిగేలా అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా, పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు.

బుధవారం మదనాపూర్ పోలీస్‌స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు. స్టేషన్‌లోని స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించి ఫిర్యాదుల స్వీకరణ, నమోదు, పరిష్కార తీరు, స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, సీసీ కెమెరాల పనితీరు, సమస్యాత్మక వ్యక్తుల వివరాలు తదితరాలను పరిశీలించారు. ప్రజలతో పోలీసులు మర్యాదగా వ్యవహరిస్తూ, ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని సూచించారు.

నిమజ్జన ప్రాంతాల్లో ఏర్పాట్ల పరిశీలన

గణేష్ ఉత్సవాల నేపథ్యంలో మదనాపూర్ మండలంలోని సరళసాగర్, రామన్‌పాడ్, కొత్తపల్లి వంతెన వద్ద నిమజ్జన ప్రాంతాలను ఎస్పీ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిమజ్జన మార్గాల్లో ప్రత్యేక నిఘా, తనిఖీలు చేపట్టాలని సూచించారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

ఆకతాయితనం, ఈవ్‌టీజింగ్, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, గంజాయి విక్రయాలు, చోరీలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి రాజీ లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. రాత్రివేళల్లో గస్తీ, నిఘాను మరింత పెంచాలని ఆదేశించారు. గణేష్ మండపాల నుంచి నిమజ్జన ప్రాంతాల వరకు నిరంతర నిఘా కొనసాగించాలని, గతంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వ్యక్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

వదంతులు వ్యాప్తి చేస్తే చర్యలు

సామాజిక మాధ్యమాల్లో అసత్య ప్రచారాలు, వదంతులు, ప్రజలను రెచ్చగొట్టే పోస్టులు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సందేశాలను ప్రచారం చేసే వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా వాహనాలు నడపడం, ఈవ్‌టీజింగ్, ఆకతాయితనాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు.

కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ గిరిబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్, కొత్తకోట సీఐ ఓడీ రమేష్, వనపర్తి సీఐ సుగంధరత్నం, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, మదనాపూర్ ఎస్సై జగదీశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వకర్మ యోజన ద్వారా వాషింగ్ మిషన్ల పంపిణీ

- **లబ్ధిదారులకు వాషింగ్ మిషన్లు అందజేసిన కోటగిరి పోతంగల్ మండల బిజెపి అధ్యక్షులు**
- **కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు, మండల అధ్యక్షులు**

**కోటగిరి, సెప్టెంబర్ 09 (ప్రజాక్షేత్రం):**


నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా వచ్చిన వాషింగ్ మిషన్లను బిజెపి పార్టీ కోటగిరి మండల అధ్యక్షులు ఏముల నవీన్, పోతంగల్ మండల అధ్యక్షులు బజరంగ్ లు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఉమ్మడి కోటగిరి మండలంలో 16 మంది రజకులకు విశ్వకర్మ యోజన పథకం ద్వారా వచ్చిన 16 వాషింగ్ మిషన్లను వారు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కోటగిరి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు ఏముల నవీన్,పోతంగల్ మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు భజరంగ్ మాట్లాడుతూ.... దేశంలోని పేద ప్రజల అభివృద్ధి కోసం ఆలోచించే ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని అన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా కుల వృత్తులను నమ్ముకున్న వారికి అండగా నిలిచేందుకు కేంద్ర ప్రభుత్వం దరఖాస్తులు పెట్టుకున్న కులవృత్తుల వ్యక్తులకు నేరుగా ట్రైనింగ్ ఇప్పించి వారికి అవసరమైన పనిముట్లను అందజేస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఇదివరకే మేస్త్రి, ఔసలి, వడ్రంగి, తదితర కులస్తులకు శిక్షణ ఇప్పించి వారికి అవసరం అయినా పనిముట్ల కిట్లను అందజేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం ఉమ్మడి కోటగిరి పోతంగల్ మండలాలకు చెందిన 16 మంది రజక కులస్తులకు వాషింగ్ మిషన్లను విశ్వకర్మ యోజన పథకం ద్వారా అందజేసినట్లు తెలిపారు. రాజకీయ నాయకుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల అడ్రస్ కే విశ్వకర్మ యోజన కిట్లు రావటం బిజెపి పనితీరుకు నిదర్శనం అని అన్నారు. విశ్వకర్మ యోజన ద్వారా ప్రయోజనం పొందిన ప్రతి ఒక్క లబ్ధిదారుడు విశ్వకర్మ యోజన కిట్లను వినియోగించుకొని జీవితంలో అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోతంగల్ సర్పంచ్ కల్లూరి సంధ్య హనుమాన్లు,పోతంగల్ మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు ఓమన్న పటేల్, కోటగిరి మండలం మాజీ అధ్యక్షుడు మామిడి సాయి ప్రసాద్, ,కిరణ్ సేట్,కట్టు రమేష్, మేత్రి శివరాజ్, సూదం నాగభూషణం, గంధపు హన్మండ్లు,రాములు , రాజు తదితరులు పాల్గొన్నారు.



## శబ్ద కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

- **డీజేలకు నిబంధనల మేరకే అనుమతులు ఇవ్వాలి**
- **తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా**

**వనపర్తి, సెప్టెంబరు 9 (ప్రజాక్షేత్రం):**



ఉత్సవాలు, ఊరేగింపుల సందర్భంగా అధిక శబ్దంతో డీజేలు వినియోగించకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా కోరారు. శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అధిక శబ్దాల వల్ల వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా రాత్రివేళల్లో శబ్ద కాలుష్యంతో ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా డీజేలను ఏర్పాటు చేస్తే సంబంధిత నిర్వాహకులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే శబ్ద పరికరాలను స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో సంప్రదాయ వాయిద్యాలకు ప్రాధాన్యం ఇస్తూ, పరిమిత శబ్దంతో కార్యక్రమాలు నిర్వహించేలా చూడాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలను అమలు చేయాలని జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఖాదర్ పాషా కోరారు. ప్రజా సమస్యలపై తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో అవసరమైన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

# రైతుల బలమా..?..రాజకీయ బలమా..?

- **సొసైటీ పరిధిలోని ఐదు గ్రామాల రైతుల సమావేశం.**
- **సోమశేఖర రావు కు చైర్మన్ పదవి ఇవ్వాలని ఏకగ్రీవ తీర్మాణం చేసిన రైతులు.**
- **ఎమ్మెల్యే పోచారంను కలిసిన ఐదు గ్రామాల రైతులు..?**
- **ఇటీవల ఎమ్మెల్యేను కలిసిన మరికొందరు ఆశావహులు..?**
- **ఎత్తొండ సొసైటీ చైర్మన్ ఎన్నిక పై నెలకొన్న ఉత్కంఠ..!**

**కోటగిరి, సెప్టెంబర్ 09(ప్రజాక్షేత్రం):**

రైతులు సభ్యులుగా ఉండే సహకార సంఘాల చైర్మన్ ల ఎన్నిక ఈసారి నామినేటెడ్ విధానంలో నిర్వహిస్తారన్న వార్తల మేరకు సహకార సంఘాల చైర్మన్ ల ఎన్నిక పై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గతంలో మాదిరిగా కాకుండా ఈసారి ఎన్నికలకు వెళ్లకుండా నేరుగా నామినేటెడ్ విధానంలో సొసైటీ డైరెక్టర్లు అధ్యక్షులను ఎన్నుకునే ప్రపోజల్ ను ప్రభుత్వం పరిశీలిస్తున్న తరుణంలో ఆశావహుల నుండి తీవ్ర పోటీ ఎదురవుతుంది. కోటగిరి పోతంగల్ మండలాల్లో నాలుగు సొసైటీలు ఉండగా సొసైటీ ఎన్నికల్లో రాజకీయ ప్రమేయం జరగడంతో ఎన్నికల అనంతరం జరిగిన పరిణామాల దృష్ట్యా రెండు సొసైటీలలో భారీ అవకతవకలు జరిగినట్లు వార్తలు వచ్చాయి. సహకార చట్టాల ప్రకారం ఆయా సొసైటీల్లో సంబంధిత అధికారుల ఆధ్వర్యంలో ఎంక్వయిరీలు జరిగిన దాఖలాలు ఉన్నాయి. ముఖ్యంగా ఎత్తొండ సొసైటీలో భారీ అవకతవకలు జరిగాయని రైతులు ఆరోపిస్తూ పలు కార్యక్రమాలు చేపట్టడంతో అధికారులు పూర్తి ఎంక్వయిరీ చేసి సొసైటీ చైర్మన్, సెక్రెటరీ సహా డైరెక్టర్లందరికీ ఒక్కొక్కరికి దాదాపు 90 లక్షల పైచిలుకు రికవరీ వేసినట్లు గతంలో వార్తలు షికార్లు కొట్టాయి. అంతేకాకుండా పాలకవర్గంలోని సభ్యులందరి స్థిరాస్తులు బ్యాంకు ఖాతాలను సైతం అధికారులు సీజ్ చేసినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ తరుణంలో సొసైటీ చైర్మన్ పదవులను నామినేటెడ్ కోటాలో నియమిస్తున్నట్లు వార్తలు వస్తున్నందున ఎత్తోండ సొసైటీ పరిధిలోని ఐదు గ్రామాల రైతులు సొసైటీ ఆవరణలో మీటింగ్ ఏర్పాటు చేసుకొని గతంలో సొసైటీ చైర్మన్ గా పనిచేసిన సోమశేఖర రావును తమ సొసైటీ చైర్మన్ గా నియమించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఇంతటితో ఆగకుండా రైతులందరూ భారీ సంఖ్యలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని సైతం కలిసి తమ అభిప్రాయాన్ని తెలిపినట్లు సమాచారం. గతంలో చిన్న సొసైటీగా ఉన్న ఎత్తోండ సహకార సంఘం దాదాపు వంద కోట్ల టర్నోవర్ కు తీసుకువచ్చిన, సొసైటీని దినదిన అభివృద్ధి చేసి సొసైటీకి రాష్ట్రంలోనే మంచి పేరు తీసుకువచ్చిన సోమశేఖర రావును తమ సొసైటీ చైర్మన్ గా నియమించాలని ముక్తకంఠంతో రైతులు ఎమ్మెల్యే పోచారం కు వార్తలు వినిపిస్తున్నాయి. గతసారి సొసైటీ చైర్మన్ కు జరిగిన ఎన్నికల్లో సోమశేఖర రావును కాదని వేరే వారిని సొసైటీ చైర్మన్, పాలకవర్గ సభ్యులుగా నియమిస్తే పాలకవర్గం అసమర్థతతో సొసైటీని పూర్తిగా దివాలా తీసేలా చేశారని రైతులు మండిపడ్డట్లు తెలుస్తుంది. సోమశేఖర రావు పీరియడ్లో సొసైటీ దినదినాభివృద్ధి చెందిందని ఆ తర్వాత ఏర్పడ్డ పాలకవర్గం సొసైటీని అస్తవ్యస్తం చేసిందని రైతులు ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏది ఏమైనా ఎత్తుండా సొసైటీ చైర్మన్ గా కొత్త సోమశేఖర రావును నియమించాలని రైతులు తమ అభిప్రాయాలను ఎమ్మెల్యేకు తెలుపటమే కాకుండా తమ సొసైటీ భవిష్యత్తును కాపాడాలని కోరినట్లు సమాచారం. ఇంతవరకు బాగానే ఉన్నా రైతులు కోరిన కొత్త సోమశేఖర రావు కు ఎమ్మెల్యే పోచారం కు సఖ్యత లేకపోవడం వారిద్దరి మధ్య గతంలో పలు అంతర్గత విభేదాలు ఉన్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. దీంతో ఎత్తుండా సొసైటీ చైర్మన్ గా రైతులు సిఫారసు చేసిన కొత్త సోమశేఖర రావు ఎన్నిక పై సందేహాలు తలెత్తుతున్నాయి. గతంలో సొసైటీ చైర్మన్ గా పనిచేసిన కొత్త సోమశేఖర రావు పై సైతం అధికారులు సహకార చట్టం ప్రకారం ఎంక్వయిరీ నిర్వహించగా ఆయన ఆ ఎంక్వయిరీపై స్టే తెచ్చుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం సోమశేఖర రావు ఎన్నికపై ఎంతలా ప్రభావం చూపిస్తుందో వేచి చూడాలి.





**ఎమ్మెల్యే ను కలిసిన మరికొందరు ఆశావాహులు..?**

సొసైటీ పరిధిలోని ఐదు గ్రామాల రైతులు జరిపిన సమావేశం వివరాలు బహిర్గతం అవడంతో మరికొందరు ఆశావాహులు ఎమ్మెల్యే పోచారం వద్దకు పరుగులు పెట్టినట్లు తెలుస్తుంది. అందులో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన ఓ పార్టీ నేత తండ్రి సైతం ఉన్నట్లు సమాచారం. ఓ పార్టీ నేత తండ్రి తో పాటు మరో వ్యక్తి సైతం ప్రయత్నాలు చేస్తున్నట్లు స్థానికంగా చర్చలు నడుస్తున్నాయి. ఎమ్మెల్యే పోచారం కు అత్యంత సన్నితంగా ఉన్న ఓ పార్టీ నేత తండ్రికి సొసైటీ చైర్మన్ బాధ్యతలు దక్కే అవకాశాలు ఉన్నట్లు స్థానికంగా వార్తలు షికార్లు కొడుతున్నాయి. ఈ వ్యవహారం పై పోచారం వర్గంలోని కొందరు నాయకులు పెదవి విరిస్తున్నట్లు తెలుస్తుంది. ఆయనకు చైర్మన్ పదవి ఇస్తే స్థానికంగా ఉన్న ఓ వర్గం నాయకులు ఎమ్మెల్యే పోచారం కు దూరం అవుతారనే ఊహాగానాలు సైతం మొదలయ్యాయి. పోచారం వర్గంలోని కొందరు నాయకులు రైతులు సైతం సొసైటీ అభివృద్ధి చేసే వారికే చైర్మన్ పదవి ఇవ్వాలని చెబుతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే సొసైటీ పూర్తిగా దివాలా తీసిందని గతంలో సొసైటీలో జరిగిన పరిణామాలను దృష్టిలో ఉంచుకొని సమర్థవంతమైన, పూర్తి అవగాహన ఉన్న వ్యక్తులకు చైర్మన్ పదవి ఇస్తే సొసైటీని మళ్లీ దాడిలో పెడతారని పోచారం వర్గం నాయకులు కొందరు ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. దీంతో ఎత్తొండ సొసైటీ చైర్మన్ ఎన్నికలో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఒకవేళ నామినేటెడ్ పద్ధతిలో సొసైటీ పాలకవర్గాలను నియమిస్తే ఎత్తొండ సొసైటీ చైర్మన్ ఎన్నిక నియోజకవర్గ నాయకులకు తలనొప్పిగా మారనుంది. మరి కొద్ది రోజుల్లో చైర్మన్ ఎన్నిక పై క్లారిటీ రానున్న నేపథ్యంలో రైతులంతా ఏకమై ముక్తకంఠంతో ప్రస్తావించిన సోమశేఖర రావుకు చైర్మన్ పదవి దక్కుతుందా...? లేదా ఎలాగైనా పదవి దక్కించుకోవాలనే ఉద్దేశంతో రాజకీయంగా పావులు కదుపుతున్న వేరే వ్యక్తులకు సొసైటీ చైర్మన్ పదవి దక్కుతుందా అనే ఉత్కంఠ ప్రస్తుతం నెలకొంది. రైతుల బలమా...? లేక రాజకీయ బలమా...? గతంలో జరిగినవన్నీ పోచారం దృష్టిలో పెట్టుకోకుండా రైతులు సూచించిన సోమశేఖర రావు చైర్మన్ అవుతారా లేదా ఎవరైనా ఎన్నికవుతారో తెలియాలంటే సొసైటీ చైర్మన్ ఎన్నిక అధికారికంగా జరిగేంతవరకు ఆగాల్సిందే.

## గ్రామీణ ఉపాధి హామీ విబి రాంజీ పథకం

- **గ్రామ సర్పంచ్ తిగుళ్ల చంద్రయ్య**

**చౌటుప్పల్ ,సెప్టెంబర్ 09(ప్రజా క్షేత్రం):**

చిన్న కొండూరు గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ విబి రాంజీ పథకం దిశా నిర్దేశాలు ఏపీవో ఈశ్వర్ గారు గ్రామ సభలో గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తీగుళ్ల చంద్రయ్య గారు మాట్లాడుతూ 125 రోజుల పని దినాలు, మట్టి రోడ్లు, చెరువు పూడికతీత , గ్రామంలోని జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఉపాధి కలుగుతుందని దీన్ని సద్వినియోగపర్చుకోగలరని తెలిపారు ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చింతపల్లి వెంకటరెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ గడ్డం సత్తయ్య, వార్డు సభ్యులు ముత్తమ్మ, కిషన్, బిక్షం, పార్టీ నాయకులు బక్క మల్లయ్య, తీగుళ్ల ఇస్తారి,చెక్క లింగస్వామి, మేకల బిక్షం, తీగుళ్ల బాలరాజు, జడ్.పి.హెచ్.ఎస్ హెచ్ఎం రవి కిరణ్, శంకరయ్య, కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ అనిత , మహిళా సంఘం సభ్యులు పూలమ్మ, కమలమ్మ , భాగ్యలత, గ్రామపంచాయతీ సెక్రెటరీ సురేష్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు మాధవి, మంజుల గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

- **యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ ధర్నా**

భువనగిరి, సెప్టెంబరు 9 (ప్రజాక్షేత్రం): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం భువనగిరి జిల్లా కేంద్రంలోని రైతుబజార్ ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ఎర్రోళ్ల శాంతికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాసాల వినోద్ యాదవ్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు దాదాపు రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం బకాయిలు విడుదల చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తెస్తున్నాయని, ఫీజులు చెల్లించలేక వారు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

కార్యక్రమంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ యాదవ్, లింగస్వామి, మహేష్, జాలేందర్, ప్రధాన కార్యదర్శి వెలువర్తి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శులు సురేష్, సాయికుమార్, సాయి కిరణ్, నాయకులు నరేష్, సందీప్, నాగేష్, నరేందర్, నవీన్, వెంకటేష్, కిరణ్ ముదిరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## దేశానికి మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులు

**జవహర్ నగర్, సెప్టెంబర్ 9 (ప్రజాస్వరం):**

దేశానికి మార్గ నిర్దేశకులు ఉపాధ్యాయులేనని, విజ్ఞానమనే గనిని వెలికి తీసి విద్యార్థులకు అందించడమే గురువుల ప్రధాన బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి అన్నారు.

జవహర్ నగర్ కు చెందిన గీతాంజలి హైస్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కర్నే సురేందర్ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉత్తమ ఉపాధ్యాయ బహుమతి ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలకృష్ణారెడ్డి ఉత్తమ ఉపాధ్యాయులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, వారి సేవలు భావి తరాలకు దేశానికి ఉత్తమ పౌరులు లభిస్తారని అన్నారు..ఈ కార్యక్రమంలో టీపీటీఎల్ఎఫ్ జిల్లా ప్రతినిధులు, జవహర్ నగర్ గీతాంజలి స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మెడ్‌ప్లస్ ఫార్మసీలో భారీ డిస్కౌంట్

**వలిగొండ, సెప్టెంబరు 9 (ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలోని మెడ్‌ప్లస్ ఫార్మసీ ఆధ్వర్యంలో మండల, పట్టణ ప్రజలకు ప్రత్యేక డిస్కౌంట్ అందిస్తున్నట్లు నిర్వాహకులు బత్తిని సత్యనారాయణ తెలిపారు. ఫార్మసీలో లభించే వస్తువులపై భారీగా, సగం ధర వరకు డిస్కౌంట్ అందించనున్నట్లు పేర్కొన్నారు.

ప్రతి నెలలో రెండు రోజులు మాత్రమే ఈ ప్రత్యేక ఆఫర్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.






# మహిళల చేతికి కుట్టుమిషన్.. జీవితాలకు కొత్త భరోసా!

- **కోయ్యలగూడెంలో ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం**
- **మహిళల స్వావలంబనే లక్ష్యం.. బొల్లా శివశంకర్ సేవలకు అభినందనలు**

**చౌటుప్పల్ సెప్టెంబర్ 09 (ప్రజా క్షేత్రం):**

మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించి తమ కాళ్లపై తాము నిలబడాలనే సంకల్పంతో ఆసరా ఫౌండేషన్ మరో ముందడుగు వేసింది. ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోయిలగూడెం గ్రామంలో కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ ప్రాంత మహిళలకు ఉచితంగా కుట్టుపని శిక్షణ అందించి, భవిష్యత్‌లో స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించడమే ఈ కేంద్రం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, నారాయణపురం మాజీ జెడ్పీటీసీ, అఖిలభారత రాజకీయ విభాగం అధ్యక్షులు బొల్లా శివశంకర్ మాట్లాడుతూ.. మహిళలకు కేవలం ఆర్థిక సహాయం చేయడం కాకుండా, వారికి ఉపాధి చూపించి సొంతంగా ఆదాయం సంపాదించే స్థాయికి తీసుకెళ్లడమే ఆసరా ఫౌండేషన్ లక్ష్యమని తెలిపారు.ఒక మహిళకు ఉపాధి కల్పిస్తే ఒక కుటుంబానికి ఆర్థిక భరోసా లభిస్తుందని, మహిళలు ఆర్థికంగా ఎదిగితే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. కుట్టుమిషన్ శిక్షణతో మహిళలు ఇంటి నుంచే ఉపాధి పొందే అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.సహాయం ఒక్కరోజుకే.. ఉపాధి జీవితాంతం అవసరంలో ఉన్న వారికి చేయూతనివ్వడంతో పాటు, భవిష్యత్తులో వారు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడమే తమ సేవా కార్యక్రమాల ఉద్దేశమని బొల్లా శివశంకర్ తెలిపారు. ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికే నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం వంటి పలు కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు.కోయిలగూడెంలో ప్రారంభమైన కుట్టుమిషన్ శిక్షణ కేంద్రం ద్వారా మరింత మంది మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి, వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.మహిళల జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ఆసరా ఫౌండేషన్ చేస్తున్న సేవా కార్యక్రమాలను గ్రామస్తులు అభినందించారు. మహిళలకు ఆసరాగా.. నిరుద్యోగులకు భరోసాగా.. పేదలకు అండగా బొల్లా శివశంకర్ చేస్తున్న సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆసరా ఫౌండేషన్ సెక్రటరీ బొల్ల కవిత శివశంకర్, నాసా అంతర్జాతీయ కోఆర్డినేటర్ చిప్ప ప్రభాకర్, అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు వనం దుష్యంతల, అఖిల భారత పద్మశాలి సంఘం సెక్రటరీ చిలువేరు పురుషోత్తం రావు, అఖిల భారత పద్మశాలి సంఘం పొలిటికల్ విభాగం జనరల్ సెక్రెటరీ సునీత, అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం జనరల్ సెక్రెటరీ డాక్టర్ సమత, కోయిలగూడెం గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్, చేనేత సహకార సంఘం కొయ్యలగూడెం అధ్యక్షులు జిల్లా కోటేశ్వర్, కోయిలగూడెం ఉపసర్పంచ్ జిల్లా పవన్ కుమార్, మరియు గ్రామ వార్డు సభ్యులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యాసకు కాళోజీ ఎనలేని సేవలు

- **ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవం**

**వనపర్తి, సెప్టెంబర్ 9 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ భాష, యాస, సంస్కృతికి విశిష్ట సేవలందించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వనపర్తిలో బుధవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.
ఈ సందర్భంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి నివాళులర్పించి ఆయన సాహితీ సేవలను స్మరించుకున్నారు.
కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. ఈశ్వరయ్య మాట్లాడుతూ తెలంగాణ యాస, భాషకు కాళోజీ నారాయణరావు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ యాసను, భాషను కొందరు వెక్కిరించిన సమయంలోనే కాళోజీ తన రచనల ద్వారా తెలంగాణ పలుకుబడికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని పేర్కొన్నారు. బడి పలుకుల భాష, పలుకుబడుల భాష అని రెండు రకాలుగా ఉంటాయని, తాము పలుకుబడుల భాషనే ఉపయోగిస్తామని చెప్పిన గొప్ప భాషావాది కాళోజీ అని వివరించారు.
తెలంగాణలో జరిగిన అనేక ఉద్యమాలు, ప్రజా పోరాటాల్లో కాళోజీ నారాయణరావు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన రచించిన 'నా గొడవ' కవితా సంపుటిలో తెలంగాణ యాస, భాష, ప్రజల జీవన విధానం స్పష్టంగా ప్రతిబింబిస్తాయని అన్నారు. ప్రజల సమస్యలను తన రచనల ద్వారా ఎలుగెత్తి చాటిన కాళోజీ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరించిందని తెలిపారు.
తెలంగాణ భాష, యాస, సంస్కృతి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. విద్యార్థులు తెలంగాణ సాహితీవేత్తల రచనలను చదివి భాష పట్ల అభిమానం పెంపొందించుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రామరాజు యాదవ్, అధ్యాపకులు శ్రీనివాసులు, జోగు సంజీవయ్య, దౌలమ్మ, మంజుల, రూప, స్రవంతి, మణిదీప, విజయలక్ష్మి, కాజన్న, మహబూబ్ పాషా, రాహుల్ తదితరులతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు.



# ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వనంపల్లి జైపాల్ రెడ్డి,

**శంషాబాద్ ఆగస్టు09 (ప్రజాక్షేత్రం):**




తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ 4వ మహాసభలు కరీంనగర్ జిల్లా లో 2026 సెప్టెంబర్ 6,7,8 తేదీలలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క మహాసభలో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం కాటేదాన్ ప్రాంతం మరియు తెలంగాణ మున్సిపల్ స్టాప్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ తరపున కామ్రేడ్ వనంపల్లి జైపాల్ రెడ్డి గారిని ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా (ఆఫీస్ బేరర్) ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ పార్టీ మరియు ఏఐటియుసి రాష్ట్ర నాయకత్వం కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న నాయకులను గుర్తించి నా మీద నమ్మకంతో ఈ యొక్క బాధ్యతలను అప్పజెప్పడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు. రాబోయే కాలంలో కూడా కార్మికుల సమస్యల మీద నిరంతరం ముందుండి పోరాటాలు నిర్వహిస్తామని తెలియజేస్తున్నాను.

# తెలంగాణ దళితుల ఏకైకద్రోహి కేసీఆర్ సిహెచ్ యాదయ్య

- **ఒక దళిత స్పీకర్ ని అవమానిస్తారా. ఇదెక్కడి ప్రజాస్వామ్యం..**
- **ఒక దళిత స్పీకర్ ని అవమానిస్తారా ఇదెక్కడి ప్రజాస్వామ్యం...!**
- **ఎమ్మెల్సీ తాత మధు పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**మహేశ్వరం సెప్టెంబర్ 09 (ప్రజాక్షేత్రం):**



నవీన్ రెడ్డి వి చిల్లర వేషాలు. దళిత స్పీకర్కు ఇంత అవమానమా అంటూ మండిపడ్డ మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మాట్లాడుతూ..గౌరవపదమైన పదవిలో ఉన్న ఒక దళిత స్పీకర్ పట్ల ఇష్టారాజ్యంగా మాట్లాడుతూ... అవమానించడం ఎక్కడి ప్రజాస్వామ్యమని తాత మధు సభ్యత్వాన్ని రద్దు చేయాలి..
రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ ను అవమానించిన ఎమ్మెల్సీలు తాతా మధు, నాగర్ కుంట నవీన్ రెడ్డి పై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా ఎమ్మెల్సీ పదవి నుంచి తక్షణమే సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ నేత సిహెచ్ యాదయ్య డిమాండ్ చేశారు. స్పీకర్ పట్ల దుర్భాషలాడిన ఎమ్మెల్సీ తాతా మధు వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి స్పీకర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాస్వామ్య దేశంలో ఉన్నామని మరిచి ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ పోలీసులపై దాడి చేయడం, గుండాయిజాన్ని ప్రదర్శించడం అత్యంత దారుణమని అన్నారు. కెసిఆర్ ఆదేశాల మేరకే కేటీఆర్, అతని వెంట ఉన్న బీఆర్ఎస్ గుండాలు ఇలాంటి దారుణానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం..
బీఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య అన్నారు. స్పీకర్ ఆత్మగౌరవంపై దాడిని ఎట్టి పరిస్థితుల్లో సహించలేమని పేర్కొన్నారు. తాత మధు, నవీన్ రెడ్డి లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గౌరవప్రదమైన పదవిలో ఉన్న స్పీకర్ పట్ల అసభ్యకరమైన, అవమానకరమైన వాఖ్యలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రాజకీయ విమర్శలు హద్దులు దాటడం, వ్యక్తిగత దూషణలకు దిగడం బీఆర్ఎస్ కు అలవాటుగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది అత్యంత బాధ్యతారహితమైన చర్య అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజానీకం ఇలాంటివి సహించారని, శాసనమండలి నిబంధనల ప్రకారం దీనిపై కఠిన చర్యలు తీసుకొని ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని స్పష్టం చేశారు.తక్షణమే క్షమాపణలు చెప్పాలి..
జరిగిన సంఘటనపై తాతా మధు, నవీన్ రెడ్డి తో పాటు బీఆర్ఎస్ అగ్ర నాయకులు తక్షణమే స్పీకర్ కు క్షమాపణ చెప్పాలని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య డిమాండ్ చేశారు. తాతా మధు, నవీన్ రెడ్డి లపై వెంటనే కేసు నమోదు చేయాలని అన్నారు. అసెంబ్లీ సమావేశానికి నల్ల చుక్కాలు వేసుకొని రావడమే కాకుండా, బజార్లో బట్టలు చింపుకొని చిల్లర వేషాలు వేయడం ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల దిగజారుడుతనానికి నిదర్శనం అని విమర్శించారు. ఇలాంటి దిగజారుడు నేతల పట్ల కఠిన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళిత నాయకుల జోలికి వస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు.
చింత చచ్చిన పులుపు చావలేదు.. సిహెచ్ యాదయ్య
చింత చచ్చినా పులుపు చావనట్లుగా ఓడిపోయినా టిఆర్ఎస్ నాయకుల్లో అహంకారం ఏమాత్రం తగ్గలేదని మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య అన్నారు. గౌరవప్రదమైన రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత స్పీకర్ను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాత మధుసూదన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు, ఉపయోగించిన అసభ్య పదజాలం ఆ పార్టీ నాయకుల అహంకారాన్ని మరోసారి బయట పెట్టిందని అన్నారు. స్పీకర్ పదవికి ఒక ప్రత్యేకమైన గౌరవం ఉంటుందని, అలాంటి పదవిలో ఉన్న దళిత స్పీకర్ ను దూషించడం సరికాదని అన్నారు. రాజ్యాంగబద్ధ పదవుల్లో ఉన్న వారిని గౌరవించాలన్న కనీస బాధ్యత ఆ పార్టీకి లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. ఆయనను అవమానించడం సమాజాన్ని అవమానించడమేనని స్పష్టం చేశారు. తాతా మధు, నవీన్ రెడ్డి తమ వాక్యాలను వెంటనే వెనక్కి తీసుకొని దళిత జాతికి క్షమాపణ చెప్పకుంటే తీవ్రపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేశారు.

**దొరల పాలనలో అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటలు మర్చిపోయారా -?**

1:ఒక దళిత నాయకుడిని ముఖ్యమంత్రిని చేస్తా అని కెసిఆర్ ప్రకటించిండు నేను చెప్పిన అంటే తల నరుకుంటా కానీ మాట తప్పను 2:రెండు లక్షల అరవై వేల డబుల్ బెడ్రూంలో ఇండ్లు ఈ టర్మ్ లో కడతామని ప్రజలకు చెప్పాం 100% వన్ శాతం కడతాం 3:ఒక లక్ష దళిత కుటుంబాలకు మూడు ఎకరాల భూమిని ప్రభుత్వం క్యాబినెట్ ఆల్రెడీ డిసైడ్ చేసింది ఆ కార్యక్రమం కూడా త్వరలో నిర్వహిస్తాం 4:ఎస్టిలకు గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్ వాళ్ళు చేయబడుతుంది 5: నాకు ఉన్న కళ కేజీ టు పీజీ ఒకటే భోజనం ఒకటే సిలబస్ లో చదువుకోలాని ఆకాంక్ష నాకుంది 6:ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తాం 7:26 లక్షల టన్నుల ఎరువులు 100 కు 100% రైతులకు అందజేస్తాం 8:నిరుద్యోగ భృతి కూడా ఇస్తామని చెప్పాం ఎప్పుడు మాట తప్పడం అది కూడా ఇస్తాం
9:ఇది పోడు భూమి ఇది మీ పట్టా భూమి అని పట్టా పుస్తకాలు రైతులకు అందజేస్తాం అంటూ అసెంబ్లీ సాక్షిగా... దొరల పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏం అయ్యాయి అంటూ.. మహేశ్వరం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య మండిపడ్డారు




# డ్రగ్స్, గంజాయికి విద్యార్థులు, యువత దూరంగా ఉండాలి

- **చౌటుప్పల్ సీఐ మన్మథ్‌కుమార్**

**చౌటుప్పల్, సెప్టెంబరు 9 (ప్రజాక్షేత్రం):**

విద్యార్థులు, యువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చౌటుప్పల్ సీఐ మన్మథ్‌కుమార్ సూచించారు. డీవైఎఫ్ఐ మూడో జిల్లా మహాసభల సందర్భంగా స్థానిక అరవింద జూనియర్ కళాశాలలో నిర్వహించిన డ్రగ్స్, గంజాయి నిర్మూలనపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. డీవైఎఫ్ఐ యువజన సంఘం కేవలం పోరాటాలకే పరిమితం కాకుండా విద్యార్థులు, యువతలో అవగాహన కల్పిస్తూ సమాజ మార్పు కోసం ముందుండి పనిచేయడం అభినందనీయమన్నారు. గ్రామాల్లో ఎక్కడైనా డ్రగ్స్, గంజాయి విక్రయాలు లేదా వినియోగం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత మొబైల్ ఫోన్లకు బానిస కావద్దని సూచించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.
ప్రైవేటు విద్యాసంస్థల జిల్లా గౌరవ అధ్యక్షుడు బత్తుల శంకర్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ మాట్లాడుతూ.. స్థానిక యువతకు స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం, కాలుష్యాన్ని అరికట్టడం ప్రధాన అజెండాగా డీవైఎఫ్ఐ మూడో జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యువజన సమస్యలపై చర్చించి భవిష్యత్ పోరాటాల ప్రణాళికను రూపొందించనున్నట్లు చెప్పారు. మహాసభలకు జిల్లావ్యాప్తంగా సుమారు 300 మంది యువ ప్రతినిధులు హాజరవుతున్నారని పేర్కొన్నారు.
కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దుర్గయ్య, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఖయ్యూం, మండల కార్యదర్శి పల్లె శివకుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు జింకల మహేష్, అధ్యాపకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా వినాయక చవితి వేడుకలు నిర్వహించాలి

- **మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.. విద్యుత్ విషయంలో అప్రమత్తంగా ఉండాలి**
- **డీజేలకు అనుమతి లేదు: తాండూర్ రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి**

**తాండూర్, సెప్టెంబరు 9 (ప్రజాక్షేత్రం):**

వినాయక చవితి వేడుకలను ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని తాండూర్ రూరల్ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి సూచించారు. బుధవారం కరణ్‌కోట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వినాయక ఉత్సవ నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ రాథోడ్ వినోద్ మాట్లాడుతూ.. వినాయక మండపాల వద్ద భద్రత కోసం తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ కనెక్షన్ల విషయంలో నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవాలని, షార్ట్‌సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మండపాల వద్ద భక్తులు, ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ తగిన ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.

**డీజేలకు అనుమతి లేదు**

వినాయక చవితి వేడుకల్లో డీజే సౌండ్‌లకు అనుమతి లేదని సీఐ స్పష్టం చేశారు. పోలీసుల సూచనలు, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు. వేడుకలు, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా గ్రామస్థులు ఐక్యత, శాంతి, సోదరభావంతో వ్యవహరించాలని సూచించారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, శాంతియుత వాతావరణంలో వేడుకలు నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు.



# తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మేధావి కాళోజీ

- **'ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక'**
- **ఆచార్య డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి**

**జహీరాబాద్, సెప్టెంబరు 9 (ప్రజాక్షేత్రం):**

తెలుగు భాష, తెలంగాణ మాండలిక ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని ఆచార్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల హరీకుమార్ అన్నారు. కాళోజీ జయంతిని పురస్కరించుకుని కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ తెలుగు భాషా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.
ఈ సందర్భంగా డాక్టర్ హరీకుమార్ మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా మడికొండలో జన్మించిన కాళోజీ తెలంగాణ భాష ఔన్నత్యాన్ని పెంపొందించడంతో పాటు ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన జయంతిని తెలంగాణ తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. కళాశాల తెలుగు అధ్యాపకుడు రమేష్ మాట్లాడుతూ.. ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా తన రచనలతో యువతలో చైతన్యం కలిగించిన కాళోజీ నారాయణరావు ప్రజాకవిగా గుర్తింపు పొందారని అన్నారు. 'ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక' అన్న ఆయన మాటలు ప్రజా చైతన్యానికి ప్రతీకగా నిలిచాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు నందుగౌడ్, దత్తు, దీపిక, అధ్యాపకులు నర్సింహులు, నికిత, నవనీత, మదన్‌మోహన్, దీపిక తదితరులు పాల్గొన్నారు. తెలుగు అధ్యాపకులను, విద్యార్థులను ఘనంగా సత్కరించారు.




# బాలికల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

- **కేఎల్ఆర్‌కు పేరెంట్ కమిటీ సభ్యుల వినతి**

**మహేశ్వరం, సెప్టెంబరు 9 (ప్రజాక్షేత్రం):**

వనస్థలిపురంలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, వసతిగృహంలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి, మౌలిక వసతులు కల్పించాలని పేరెంట్ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డిని తుక్కుగూడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.
5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థినులకు సరిపడా సౌకర్యాలు లేవని తెలిపారు. ప్రస్తుత వసతిగృహ భవనం అనుకూలంగా లేకపోవడంతో విశాలమైన, సురక్షితమైన భవనానికి మార్చాలని కోరారు. తరగతి గదుల్లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా బెంచీలు, ఫర్నిచర్ లేవని, వసతిగృహంలో పడకలు, బెడ్‌కాట్లు కొరతగా ఉన్నాయని వివరించారు.
రాత్రివేళల్లో తగినన్ని లైట్లు, ఫ్యాన్లు లేక దోమల బెడదతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని, మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల ముప్పు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు పూర్తిస్థాయి ప్రిన్సిపాల్ లేకపోవడంతో పరిపాలనాపరమైన సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. ప్రిన్సిపాల్‌తో పాటు బోధనేతర సిబ్బంది, కేర్‌టేకర్, సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని కోరారు. వినతిపై లక్ష్మారెడ్డి వెంటనే విద్యాశాఖ అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించినట్లు పేరెంట్ కమిటీ సభ్యులు తెలిపారు. విద్యార్థినుల భద్రత, ఆరోగ్యం, విద్యాభ్యాసాన్ని దృష్టిలో ఉంచుకుని సురక్షితమైన వసతిగృహం, తాగునీరు, బెంచీలు, పడకలు, ఫ్యాన్లు, లైట్లు తదితర మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని వారు కోరారు.



## కల్వకోల్‌లో 'హర్ ఘర్ జల్'పై గ్రామసభ

- **నీటి సమస్యల పరిష్కారానికి చర్యలు: మిషన్ భగీరథ ఏఈ రఘు**
- **బస్సు, పాఠశాల సమస్యల పరిష్కారానికి హామీ: సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ**

**మహేశ్వరం, సెప్టెంబరు 9 (ప్రజాక్షేత్రం):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో వీఎస్‌జీఆర్ఏఎంజీ కార్యక్రమంలో భాగంగా పనుల గుర్తింపుపై గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి మిషన్ భగీరథ వాటర్ మండల ఏఈ రఘు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 'హర్ ఘర్ జల్' కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని తాగునీటి సమస్యలపై ఏఈ రఘు చర్చించారు. గ్రామంలో నీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను అడిగి తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు గ్రామంలో బస్సు సౌకర్యం, పాఠశాలలో నెలకొన్న సమస్యలను సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన సర్పంచ్ లక్ష్మమ్మ సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ వేణు, వార్డు సభ్యురాలు మంగ, పాఠశాల ఉపాధ్యాయురాలు పుష్పరాగం, అంగన్‌వాడీ కార్యకర్త సంతోష, మహిళా సంఘాల సభ్యులు గీత, గూడెపు మాధవి, గూడెపు రేణుక, కవితతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.



## వేములకొండ సబ్ సెంటర్లో పోషకాహార వారోత్సవాలు.

**వలిగొండ, సెప్టెంబర్ 9(ప్రజా క్షేత్రం):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేములకొండ ప్రాథమిక సబ్ సెంటర్లో అంగన్వాడి టీచర్స్ అంబటి సువర్ణ,భోద్ర బోయిన శారద ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ అర్చన హాజరై వారు మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పోషణ కలిగినటువంటి ఆహార పదార్థాలు ఆకు కూరలు పాలు గుడ్లు బెల్లం పల్లీలు నువ్వులు మునగ ఆకు మొదలగు ఆహార పదార్థాలు రోజువారి తినే ఆహారంలో తీసుకోవాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ ఓ సుదర్శన్ ఏఎన్ఎం జె వినోద గర్భిణీలు బాలింతలు ఆశ కార్యకర్తలు బోడ కవిత గుంటోజు రామలీల నీలం నీరజ గడ్డం సూర్య కళ తదితరులు పాల్గొన్నారు.



## వలిగొండలో ఘనంగా మండల స్థాయి క్రీడోత్సవాలు

**వలిగొండ, సెప్టెంబర్ 9(ప్రజా క్షేత్రం):**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండలోని శ్రీ వేంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడోత్సవాలు2026ను బుధవారం ఘనంగా నిర్వహించారు. అండర్ -14, అండర్17 బాలబాలికల విభాగాల్లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడా పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి.క్రీడా పోటీలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (MPDO) జి. జలంధర్ రెడ్డి టాస్ వేసి లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని, పోటీల్లో పాల్గొంటున్న విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా జలంధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రముఖ హాకీ క్రీడాకారుడు, భారత క్రీడా రంగానికి ఆదర్శప్రాయుడైన మేజర్ ధ్యాన్ చంద్ జీవన ప్రస్థానం, క్రీడా విజయాలను విద్యార్థులకు వివరించి స్ఫూర్తినిచ్చారు. క్రీడల్లో ప్రతిభతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన, క్రీడా స్ఫూర్తి ఎంతో ముఖ్యమని అన్నారు. నిరంతర సాధనతోనే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని సూచించారు. గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, పరస్పర గౌరవంతో క్రీడా స్ఫూర్తిని కొనసాగించాలని క్రీడాకారులకు పిలుపునిచ్చారు .ఈ క్రీడోత్సవాలను శ్రీ సుంకోజు భాస్కర్, హెచ్ఎం & ఎంఈఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం వెంకటపాపిరెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, ఉపసర్పంచ్ ఎం. మాధవి, ఏపీసీ చైర్మన్ విజయలక్ష్మి, ట్రాస్మా జిల్లా అధ్యక్షులు పాలకుర్ల వెంకటేశం, జీహెచ్ఎంలు నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా 2వసారి ఎండీ ఇమ్రాన్ ఏకగ్రీవ ఎన్నిక

**భువనగిరి, సెప్టెంబర్ 9(ప్రజా క్షేత్రం):**
కరీంనగర్‌లో సెప్టెంబర్ 6, 7, 8 తేదీల్లో జరిగిన ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల్లో రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీలో యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి ముగ్గురు నాయకులు వివిధ హోదాల్లో ఎంపికయ్యారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎండీ ఇమ్రాన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సామల శోభన్ బాబు గనబోయిన వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



భువనగిరి పట్టణానికి చెందిన ఇమ్రాన్ 2008 సంవత్సరం నుంచి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)లో పూర్తిస్థాయి కార్యకర్తగా పనిచేస్తూ, పార్టీ, ప్రజా మరియు కార్మిక ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మరియు సిపిఐ కార్యవర్గ సభ్యులుగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికై పార్టీని జిల్లాలో బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారు.
జిల్లాలో కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, పేదలు, సామాన్య ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ వారి హక్కుల కోసం ముందుండి పనిచేస్తున్నారని, ఏఐటీయూసీ బలోపేతంతో పాటు కార్మిక ఉద్యమాన్ని విస్తరించడంలో ఎండీ ఇమ్రాన్ చేస్తున్న కృషికి గుర్తింపుగానే ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా రెండోసారి బాధ్యతలు అప్పగించారని ఇమ్రాన్ తెలిపారు. జిల్లా నుంచి ముగ్గురికి రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు దక్కడం పట్ల జిల్లా ఏఐటీయూసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# పలుకుబడి ఉంటే..ప్లాన్ అవసరం లేదా?

- **పర్దాలు కట్టు..అక్రమ షెడ్లు కట్టు!**
- **అధికారుల యాక్షన్ ఎక్కడ? షెడ్ల కన్స్ట్రక్షన్ ఇక్కడ!**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 (ప్రజాక్షేత్రం)**
నిర్మాణం కనిపించకూడదంటే పర్దాలు కట్టడం.. అధికారులు కనిపించకపోతే పనులు కొనసాగించడం! నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతినగర్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న రెండు షెడ్ల నిర్మాణ పనులు టౌన్‌ప్లానింగ్ పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.
చివాస్ వైన్స్ ఎదురుగా, వరలక్ష్మి టిఫిన్ సెంటర్ పక్కన నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పర్దాలు ఏర్పాటు చేసి పనులు సాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్నారా? అన్నది చర్చనీయాంశంగా మారింది.

**'చర్యలు' ప్రకటనలకేనా?**

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్నామని అధికారులు చెబుతున్న వేళ.. అదే పరిధిలో కొత్తగా షెడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు రావడం అధికారుల పర్యవేక్షణపై అనుమానాలకు తావిస్తోంది. నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు అనుగుణంగానే పనులు జరుగుతున్నాయా? అన్న అంశాలను అధికారులు స్వయంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.
నిర్మాణం మొదలైనప్పుడే తనిఖీ చేస్తే సమస్య అక్కడికక్కడే పరిష్కారం కావచ్చు. నిర్మాణం పూర్తయిన తర్వాత చర్యలు తీసుకుంటే మాత్రం అప్పటికే పరిస్థితి చేయిదాటే అవకాశం ఉంటుంది.

**పలుకుబడి ఉంటే నిబంధనలు వర్తించవా?**

అనుమతుల విషయంలో అందరికీ ఒకే విధానం ఉండాలన్నదే ప్రజల ఆకాంక్ష. పలుకుబడి ఉన్నవారికి ఒక న్యాయం.. సామాన్యులకు మరో న్యాయం అన్న భావన కలగకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలి.



ఇప్పటికే ఈ నిర్మాణాల అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తున్న నేపథ్యంలో.. క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి వాస్తవాలను వెల్లడిస్తారా? అనుమతులు లేకుంటే చర్యలు తీసుకుంటారా? అన్నది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది.

## కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు

**భువనగిరి, సెప్టెంబర్ 9(ప్రజా క్షేత్రం):**
భువనగిరి పురపాలక సంఘం యందు శ్రీ కాళోజి నారాయణ రావు జయంతి కార్యక్రమం సందర్భంగా చైర్ పర్సన్ శ్రీమతి తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం అహర్నిశలు కృషి చేశారని భాష దినోత్సవం వారి యొక్క జయంతిని మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమములో అదికారులు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది,



తదితరులు పాల్గొన్నారు.



## కాళోజి ఆశయాలే ప్రజా చైతన్యానికి బాటలు

- **డీసీ వెంకట మణికరన్**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 (ప్రజాక్షేత్రం)**
తెలంగాణ ప్రజా కవి, పద్మవిభూషణ్ శ్రీ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్. వెంకట మణికరన్ కాళోజి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ భాష, యాస, సంస్కృతి, ప్రజల హక్కుల కోసం కాళోజి తన కలాన్ని ఆయుధంగా మలిచారని కొనియాడారు. ప్రజా సమస్యలను నిర్భయంగా ప్రశ్నిస్తూ, సామాజిక చైతన్యానికి తన రచనల ద్వారా బాటలు వేసిన మహనీయుడని పేర్కొన్నారు. కాళోజి ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన ప్రజా చైతన్య మార్గాన్ని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు.
కాళోజి సాహిత్యం కేవలం అక్షరాలు కాదు.. ప్రజల జీవితాల ప్రతిబింబమని పేర్కొంటూ, తెలంగాణ భాషా సంస్కృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్, టీపీఎస్ ముఖేష్ సింగ్, ఏఎంసీ లక్ష్మయ్యతో పాటు సర్కిల్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొని కాళోజి నారాయణరావుకు ఘన నివాళులర్పించారు.

## కుత్బుల్లాపూర్ జోన్‌లో క్రీడా ప్రతిభకు పెద్ద వేదిక

- **తొలి రోజే కబడ్డీలో 800 మంది క్రీడాకారుల హోరాహోరీ పోరు**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 (ప్రజాక్షేత్రం)**
మైదానం మారింది.. లక్ష్యం మాత్రం ఒక్కటే. ప్రతిభను నిరూపించుకోవడం.. విజయం సాధించి జిల్లా స్థాయిలో కుత్బుల్లాపూర్ జోన్‌కు గుర్తింపు తీసుకురావడం. బాచుపల్లిలోని సూర్య గ్లోబల్ స్కూల్ వేదికగా 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు, టోర్నమెంట్ కం సెలక్షన్స్ ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజే కబడ్డీ పోటీల్లో సుమారు 800 మంది క్రీడాకారులు పాల్గొనడంతో క్రీడా ప్రాంగణం సందడిగా మారింది. వివిధ పాఠశాలలకు చెందిన క్రీడాకారులు తమ సత్తా చాటేందుకు హోరాహోరీగా తలపడ్డారు. కేవలం గెలుపే కాకుండా.. సెలక్షన్స్‌లో చోటు దక్కించుకుని తదుపరి స్థాయికి వెళ్లాలన్న పట్టుదల ప్రతి క్రీడాకారుడిలో కనిపించింది.

**గెలుపు కంటే క్రీడా స్ఫూర్తి ముఖ్యం**

పోటీలను ప్రారంభించిన బాచుపల్లి ఎంఈఓ రామకృష్ణ మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపు, ఓటములు సహజమని, వాటిని క్రీడా స్ఫూర్తితో స్వీకరించాలని సూచించారు. జోనల్ స్థాయిలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులు జిల్లా స్థాయిలోనూ సత్తా చాటి కుత్బుల్లాపూర్ జోన్‌కు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**ఓటమిని మెట్టుగా చేసుకోవాలి**

కుత్బుల్లాపూర్ జోనల్ సెక్రెటరీ పి. నాగరాజు గౌడ్ మాట్లాడుతూ.. క్రీడలు పతకాల కోసం మాత్రమే కాదని, విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మ విశ్వాసం, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. గెలుపు కోసం చివరి వరకు పోరాడే తత్వాన్ని ప్రతి క్రీడాకారుడు అలవర్చుకోవాలని సూచించారు.
ఓటమి ఎదురైనా నిరుత్సాహపడకుండా.. ఈ రోజు ఓటమి.. రేపటి విజయానికి పునాదిగా భావించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిరంతరం సాధన చేస్తే క్రీడా రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు.
కార్యక్రమంలో సూర్య గ్లోబల్ స్కూల్ అకాడమిక్ హెడ్ సమీనా, పీడీలు వినోద్, విజయ్, రమేష్, సురేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు. క్రీడా పోటీల నిర్వహణతో పాటు క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు సహకరించారు.





## మైలార్దేవపల్లి లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**శంషాబాద్ సెప్టెంబర్09 (ప్రజాక్షేత్రం):**
మైలార్దేవపల్లి లోని దుర్గా కన్వెన్షన్ హాల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ముందుగా ఆదర్శ ఉపాధ్యాయుడు, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
మీరు పంచుకున్న రెండవ చిత్రంలోని బ్యానర్ ఆధారంగా, ఇది మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కార ప్రదానోత్సవం ఈ వేదికపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, వారికి జ్ఞాపికలుఅవార్డులు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...
విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువులు పోషిస్తున్న కీలక పాత్రను, వారి నిస్వార్థ సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొనియాడారు. ఈ వేడుకల్లో మండల విద్యాధికారి శంకర్ రాథోడ్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గోపాల్ నాయక్, జిహెచ్ఎం చంద్రశేఖర్ రెడ్డి, రవి, శ్రీనివాస్ మండలం పరిధిలోని పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, స్థానిక నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



## మావో ఆలోచనా విధానంతో ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలి

- **సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ సూర్యం**

**కొత్తగూడ, సెప్టెంబరు 9 (ప్రజాక్షేత్రం):**



మావో జెడాంగ్ ఆలోచనా విధానం స్ఫూర్తితో ఫాసిజానికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు నిర్వహించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ సూర్యం పిలుపునిచ్చారు. కామ్రేడ్ మావో జెడాంగ్ 50వ వర్ధంతి సందర్భంగా కొత్తగూడలోని కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనంలో బుధవారం ఆయన చిత్రపటానికి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు.
ఈ సందర్భంగా సూర్యం మాట్లాడుతూ.. మావో నాయకత్వంలో చైనాలో లాంగ్‌మార్చ్ నిర్వహించి వ్యవసాయ విప్లవాన్ని విజయవంతం చేసిన ఆయన ఆలోచనా విధానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. దేశంలో దళితులు, ముస్లింలు, క్రైస్తవులపై దాడులు, అణచివేతలు జరుగుతున్నాయని ఆరోపించారు. నిరుద్యోగం, అధికార దుర్వినియోగం, విద్యా అర్హత పరీక్షల పేపర్ లీకేజీలు, రైతాంగ వ్యతిరేక చట్టాలు, కార్మిక లేబర్ కోడ్‌లు, ఆదివాసీ చట్టాల నిర్వీర్యం వంటి సమస్యలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.
ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు, నిర్బంధాలు, కాల్పులు, బాష్పవాయు ప్రయోగాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ కేంద్ర ప్రభుత్వ విధానాలను విమర్శించారు. ప్రజా సమస్యలపై దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యమాలను ఐక్యం చేసి బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో శ్రీశైలం, రాజమల్లు, బూర్కా బుచ్చిరాములు, సోమన్న, తాళ్లపల్లి ప్రభాకర్, జామ్లా, రామ్‌సింగ్, అయిలబోయిన నరేష్, తొలెం నిర్మల, భద్రక్క, లలిత, రాసమల్ల శ్రీను, సుందర్, రవి, అద్వైత శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నూతన మండల కార్యవర్గానికి ఘన సన్మానం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 (ప్రజాక్షేత్రం)**
భైంసా: కాంగ్రెస్ పార్టీ భైంసా మండల నూతనంగా ఎన్నికైన నాయకులను ముధోల్ మాజీ శాసనసభ్యులు జి. విఠల్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. భైంసా మండలంలోని దేగాం గ్రామానికి చెందిన నాయకులు గంగాధర్ గైక్వాడ్, బొగ్గుల మహేష్, కిష్టన్న, వాగ్మేరె శ్రీను లను విఠల్ రెడ్డి శాలువాలతో సత్కరించి అభినందించారు.
ఈ సందర్భంగా గంగాధర్ గైక్వాడ్ శ్రీను మహేష్ క్రిష్ణన్న ను ప్రత్యేకంగా అభినందిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గ్రామస్థాయిలో కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీని మరింత పటిష్టం చేయాలని పేర్కొన్నారు. నూతనంగా ఎన్నికైన నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.
పార్టీ అధిష్ఠానం అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నూతన నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేగాం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతనంగా ఎన్నికైన మండల నాయకులకు అభినందనలు తెలిపారు.





# ఔషధ రంగా వ్యవస్థ ప్రపంచ మార్కెట్లతో అనుసంధానించడంలో కీలక పాత్ర

**శంషాబాద్ సెప్టెంబర్09 (ప్రజాక్షేత్రం):**
రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఆర్ జి ఐ ఏ మరియు జీఎంఆర్ హైదరాబాద్ ఎయిర్ కార్గో హైదరాబాద్‌లోని జీవశాస్త్రాలు మరియు ఔషధ రంగ వ్యవస్థను ప్రపంచ మార్కెట్లతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

* 202526 ఆర్థిక సంవత్సరంలో, జిహెచ్ఏసి 1,79,000 మెట్రిక్ టన్నుల సరుకును నిర్వహించింది. ఇందులో ఎగుమతి సరుకులో 61 శాతం ఔషధ ఉత్పత్తులు ఉండటం ద్వారా, భారతదేశంలోని ప్రముఖ ఔషధ వాయు సరుకు రవాణా కేంద్రాల్లో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది.

* హైదరాబాద్, ఔషధాలు మరియు త్వరగా పాడైపోయే వస్తువుల కోసం భారతదేశంలోనే మొట్టమొదటి ప్రత్యేక ఉష్ణోగ్రతనియంత్రిత వాయు సరుకు రవాణా ప్రాంతాన్ని అభివృద్ధి చేసి, ప్రత్యేక సరుకు నిర్వహణలో కొత్త ప్రమాణాలను నెలకొల్పింది.

* జీఎంఆర్ హైదరాబాద్ ఎయిర్ కార్గో జిహెచ్ ఏసి మౌలిక సదుపాయాలు 2□C నుంచి 8□C, 15□C నుంచి 25□C వరకు వివిధ ఉష్ణోగ్రత పరిధులతో పాటు, 20□C వరకు సున్నా కంటే తక్కువ ఉష్ణోగ్రతలో నిల్వ సదుపాయాన్ని అందిస్తున్నాయి. దీని ద్వారా ఉష్ణోగ్రతకు సున్నితమైన సరుకుకు ప్రారంభం నుంచి ముగింపు వరకు సమగ్ర నిర్వహణ సదుపాయం లభిస్తుంది.

* కార్గో టెర్మినల్ 2, సంవత్సరానికి అదనంగా 50,000 మెట్రిక్ టన్నుల సరుకు నిర్వహణ సామర్థ్యంతో, ఔషధాలు, త్వరగా పాడైపోయే వస్తువులు, ఈకామర్స్ మరియు ఇతర అధిక విలువ కలిగిన సరుకు విభాగాల్లో భవిష్యత్ వృద్ధికి ఆర్ జి ఐ ఏ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేస్తుంది.

ఆర్ జి ఐ ఏ భారతదేశంలోనే మొట్టమొదటి విమానాశ్రయ పరిధిలో పనిచేసే శీతలీకరణ సరుకు రవాణా ట్రక్కును ప్రవేశపెట్టింది. ఇది టెర్మినల్ మరియు విమానం మధ్య సరుకు బదిలీ జరిగే కీలక దశలో అవసరమైన ఉష్ణోగ్రతను నిరంతరం కొనసాగించడాన్ని నిర్ధారిస్తుంది.

# గ్రామకంఠం భూమిని కబ్జా నుండి కాపాడండి

- **కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని.. ఎన్‌హెచ్ భవనాన్ని అక్కడే నిర్మించాలి**
- **-తహసీల్దార్‌కు గాజీపూర్ గ్రామస్తుల వినతి**



**పెద్దేముల్, సెప్టెంబర్ 09 (ప్రజాక్షేత్రం)**
పెద్దేముల్ మండల పరిధిలోని గాజీపూర్ గ్రామంలో గ్రామకంఠం భూమి ఆక్రమణకు గురైందని,ఆ భూమిపై సమగ్ర సర్వే నిర్వహించి కబ్జాకు గురైన భూమిని గ్రామానికి తిరిగి స్వాధీనం చేయాలని కోరుతూ గ్రామ మాజీ సర్పంచ్ తలారి వీరప్ప, ఉపసర్పంచ్ జి.ఎల్లప్ప, గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు బుధవారం పెద్దేముల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గాజీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ తలారి వీరప్ప మాట్లాడుతూ....

వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గాజీపూర్ గ్రామంలోని హనుమాన్ మందిరం వెనుక సుమారు 10 గుంటల గ్రామకంఠం భూమి ఆక్రమణకు గురైందని ఆరోపించారు.గాజీపూర్ గ్రామ సర్పంచ్ భర్త పట్లోళ్ల లాల్‌రెడ్డి, మరో వ్యక్తి జనార్దన్‌రెడ్డి కలిసి ఈ భూమిని కబ్జా చేసి దొడ్డుగా వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. దీనిపై అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు.

గాజీపూర్ గ్రామానికి ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్ హెచ్‌జీ భవనాన్ని గ్రామకంఠం భూమిలోనే నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.ప్రస్తుతం భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని ఊరచెరువు శిఖం భూమిలో ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.శిఖం భూమిలోని హరితహారం చెట్లను తొలగించి భవన నిర్మాణానికి పునాదులు వేయడం సరికాదని అన్నారు.గ్రామకంఠం భూమిని సర్వే చేసి, కబ్జాకు గురైన భూమిని స్వాధీనం చేసుకుని ,అదే స్థలంలో ఎస్ హెచ్జీ భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలని ఉపసర్పంచ్ జి.ఎల్లప్ప,వార్డు సభ్యులు, గ్రామస్తులు అధికారులను కోరారు.తాము గ్రామ అభివృద్ధికి వ్యతిరేకం కాదని,ప్రభుత్వ భవనం శిఖం భూమిలో కాకుండా గ్రామకంఠం భూమిలో నిర్మించాలన్నదే తమ డిమాండ్ అని స్పష్టం చేశారు.

అదేవిధంగా గాజీపూర్ గ్రామంలో సర్పంచ్‌కు బదులుగా ఆమె భర్త పట్లోళ్ల లాల్ రెడ్డి పెత్తనం చలాయిస్తూ బడుగు, బలహీన వర్గాల ప్రజలను బెదిరింపులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. అదే విధంగా గ్రామంలో కుటుంబాల మధ్య, అన్నదమ్ముల మధ్య వివాదాలు సృష్టిస్తూ ఇబ్బందికర పరిస్థితులకు కారణమవుతున్నారని ఆరోపిస్తూ, దీనిపై కూడా అధికారులు విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గతంలో ఊరచెరువులోని పెంటగుంతల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయని,ఒక బాలుడు గుంతలో పడి మృతి చెందిన ఘటన కూడా జరిగిందని తలారి వీరప్ప తెలిపారు.అనంతరం ఆ గుంతలను పూడ్చి హరితహారం కార్యక్రమంలో భాగంగా చెట్లు నాటామని చెప్పారు.తాను చెరువు శిఖం భూమిని కబ్జా చేశానంటూ చేస్తున్న ఆరోపణలు నిరాధారమని పేర్కొన్నారు.గ్రామకంఠం భూమిని తక్షణమే సర్వే చేసి, ఆక్రమణలు ఉంటే తొలగించి, ప్రభుత్వ భవనాన్ని గ్రామకంఠం భూమిలో నిర్మించేలా చర్యలు తీసుకోవాలని గాజీపూర్ గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జి.ఎల్లప్ప,వార్డు సభ్యులు అనిల్, భీమప్ప, సీనియర్ నాయకులు సాయిలు గౌడ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు ముస్తఫా, వీరేందర్ చారి, ఖయ్యూం, పాషా, వెంకటయ్య గౌడ్, లాలప్ప, వెంకట సాయి, అన్నసారం వెంకటయ్య, శివకుమార్, రఘుచారి, డి. మహేష్, చెర్ల అంజి, బ్యాగరి శంకరప్ప, వీరు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# పీహెచ్‌డీ పట్టా పొందిన విజయ్‌కుమార్‌కు ఘన సన్మానం

- **ఉపసర్పంచ్ భాలేఖర్ శివాజీ ఆధ్వర్యంలో కార్యక్రమం**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, (ప్రజాక్షేత్రం):**
దేగాం గ్రామపంచాయతీ కార్యదర్శి పవర్ విజయ్‌కుమార్ పీహెచ్‌డీ పూర్తి చేసి గవర్నర్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న సందర్భంగా దేగాం గ్రామంలో బుధవారం ఘనంగా సన్మానించారు. ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఉన్నత విద్యను అభ్యసించి పీహెచ్‌డీ పట్టా సాధించడంపై పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచ్ భాలేఖర్ శివాజీ మాట్లాడుతూ.. ఉద్యోగ బాధ్యతలతో పాటు ఉన్నత విద్యపై ఆసక్తితో పీహెచ్‌డీ పూర్తి చేయడం అభినందనీయమన్నారు. విజయ్‌కుమార్ సాధించిన విజయం యువత, విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని నిరూపించారని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

తెలంగాణ ఉద్యమకారుడు కొత్తూరు శంకర్ మాట్లాడుతూ.. పీహెచ్‌డీ పట్టా సాధించడం సాధారణ విషయం కాదని, నిరంతర కృషి, పట్టుదలతోనే ఇలాంటి విజయాన్ని సాధించగలరని అన్నారు. ఉద్యోగ బాధ్యతలతో పాటు చదువును కొనసాగించి డాక్టరేట్ సాధించిన విజయ్‌కుమార్‌ను అభినందించారు. అనంతరం విజయ్‌కుమార్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకోవడం గర్వకారణమని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ కోకన్వీనర్ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య విద్యలో ఇద్దరు విద్యార్థినుల ప్రతిభ..

- **కేసీఆర్‌పై వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు..**
- **అంగన్‌వాడీల ముందస్తు అరెస్టులు**



**వనపర్తి, సెప్టెంబర్ 9(ప్రజా క్షేత్రం ):**
వనపర్తి జిల్లాలో బుధవారం విద్య, రాజకీయ, ఉద్యోగుల సమస్యలకు సంబంధించిన పలు పరిణామాలు చోటుచేసుకున్నాయి. చిన్నగుంటపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు విద్యార్థినులు వైద్య విద్యలో సీట్లు సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలవగా..

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై షాద్‌నగర్ ఎమ్మెల్యే చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు అసెంబ్లీ ముట్టడికి వెళ్తారనే అనుమానంతో అంగన్‌వాడీలు, బీఆర్ఎస్ మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.

**వైద్య విద్యలో చిన్నగుంటపల్లి విద్యార్థినుల మెరుపు**
వనపర్తి మండలం చిన్నగుంటపల్లికి చెందిన దివ్యశ్రీ, లీనా మధుర వైద్య విద్యలో సీట్లు సాధించి గ్రామానికి పేరు తీసుకొచ్చారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ ధర్మశాస్త్రి కుమార్తె దివ్యశ్రీ 448 మార్కులు, బీఆర్ఎస్ నాయకుడు పానుగంటి రాము కుమార్తె లీనా మధుర 417 మార్కులు సాధించి ఉచిత వైద్య విద్య సీట్లు పొందారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హాజరై విద్యార్థినులను ఘనంగా సన్మానించారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థినులు కష్టపడి చదివి వైద్య విద్యలో సీట్లు సాధించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి మంచి వైద్యులుగా ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

భవంతు యాదవ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, రమేష్‌నాయక్, విష్ణుగౌడ్, ఆటో రాము, సత్యనారాయణచారి, నాగేష్ తదితరులు పాల్గొని విద్యార్థినులను అభినందించారు.

**ఎమ్మెల్యే వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు**
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుపై షాద్‌నగర్ ఎమ్మెల్యే కె. శంకరయ్య ఓ టీవీ కార్యక్రమంలో చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు వనపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసీఆర్ మరణాన్ని కోరుతూ వెయ్యి డప్పులతో ర్యాలీ నిర్వహిస్తామని ఎమ్మెల్యే మాట్లాడినట్లు ఉన్న వీడియోను పోలీసులకు అందజేశారు.

మాజీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షుడు కే. మాణిక్యం మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి మరణాన్ని కోరుతూ, ఇతరులను హాని చేయడానికి ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యాఖ్యల వెనుక ఉన్న కుట్రదారులపై కేసు నమోదు చేయాలని పోలీసులను కోరినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రఘువరన్‌రెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌పూర్ నరసింహ, మాధవరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, దేగ మహేశ్వర్‌రెడ్డి, రవిప్రకాశ్‌రెడ్డి, నరేష్, చిట్యాల రాము, మాజీ సర్పంచులు కొండన్న, బాలకృష్ణ, లక్ష్మణ్‌నాయక్, పూల్‌సింగ్‌నాయక్, అశోక్‌శేఖర్, కర్ణాకర్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

**అసెంబ్లీ ముట్టడికి వెళ్తారనే అనుమానంతో ముందస్తు అరెస్టులు**
అంగన్‌వాడీలు, బీఆర్ఎస్ మాజీ సర్పంచులు అసెంబ్లీ ఎదుట నిరసన కార్యక్రమాలకు వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేశారు. వనపర్తి రూరల్ పోలీస్‌స్టేషన్‌లో అదుపులో ఉన్న ఓ అంగన్‌వాడీ టీచర్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో నెలకు రూ.18 వేల వేతనం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు.దాదాపు 30 ఏళ్లుగా సేవలందిస్తున్న తమపై పని భారం పెంచుతున్నారని, వేతనాలు మాత్రం పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక విద్య, పోషణ కేంద్రాల నిర్వహణ వంటి అదనపు బాధ్యతలు అప్పగించారని తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తే ఎక్కడికక్కడ నిర్బంధాలు చేయడం సరికాదన్నారు. కేసీఆర్ హయాంలో పెంచిన వేతనాలే ప్రస్తుతం అమల్లో ఉన్నాయని, ఎన్నికల హామీ మేరకు వేతనాలను పెంచి తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీ సిబ్బంది డిమాండ్ చేశారు.

# ముధోల్ గురుకులంలో ఘనంగా కాళోజీ జయంతి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 (ప్రజాక్షేత్రం)**
ముధోల్ స్థానిక సాంఘిక సంక్షేమ గురుకులంలో బుధవారం ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సాహిత్య సేవలను స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా గురుకుల ప్రిన్సిపల్ రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల జీవన విధానం, యాస, భాష, సంస్కృతి, సామాజిక పరిస్థితులను తన రచనల ద్వారా ప్రతిబింబించిన మహోన్నత ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. ప్రజల సమస్యలను తన సాహిత్యంలో ప్రతిబింబిస్తూ సామాజిక చైతన్యాన్ని కలిగించడంలో కాళోజీ కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన రచనలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. విద్యార్థులు కాళోజీ సాహిత్యాన్ని అధ్యయనం చేసి ఆయన ఆశయాలను తెలుసుకోవాలని సూచించారు.

తెలంగాణ భాష, యాస, సంస్కృతికి కాళోజీ అందించిన సేవలు చిరస్మరణీయమని, ప్రజల పక్షాన నిలబడి తన రచనల ద్వారా సమాజాన్ని చైతన్యపరిచిన కాళోజీని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు కాళోజీ జీవిత విశేషాలు, సాహిత్య ప్రస్థానంపై అవగాహన కల్పించారు. కార్య



# భైంసా పట్టణంలో పెద్దఎత్తున ఆశా కార్యకర్తల నిరసన ర్యాలీ

**నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 09 (ప్రజాక్షేత్రం)**



(భైంసా) ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు బుధవారం భైంసా పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ విశ్రాంతి భవనం నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారుల మీదుగా శివాజీ చౌక్ మీదుగా బస్టాండ్ వరకు కొనసాగింది. పెద్ద సంఖ్యలో ఆశా కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.

అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు అనంతరం ర్యాలీ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషిస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. చాలాకాలంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ తమకు తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.

ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18 వేల వేతనం చెల్లించడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని, తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తిలో పండుగ సాయన్న విగ్రహం ఏర్పాటు చేయాలి

- **మున్సిపల్ చైర్‌పర్సన్‌కు కౌన్సిలర్ రమాదేవి, మాజీ వైస్‌చైర్మన్ కృష్ణ ముదిరాజ్ వినతి**



**వనపర్తి, సెప్టెంబరు 9 (ప్రజా క్షేత్రం) :**
పేదలు, బడుగు వర్గాల కోసం పోరాడిన సామాజిక యోధుడు, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వాసి పండుగ సాయన్న విగ్రహాన్ని వనపర్తి పట్టణంలో ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు కోరారు. ఈ మేరకు బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ యం మాధవి రమేశ్‌కు స్థానిక రెండో వార్డు కౌన్సిలర్ బి. రమాదేవి ముదిరాజ్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ బి. కృష్ణ ముదిరాజ్ వినతిపత్రం అందజేశారు.

చిట్యాల రోడ్డు-నల్లచెరువు ప్రాంతంలోని శ్రీచైతన్య పాఠశాల చౌరస్తాలో పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రతిపాదనను మున్సిపల్ సమావేశ ఎజెండాలో చేర్చి, తీర్మానం జరిగేలా చూడాలని వారు కోరారు.

పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం పండుగ సాయన్న చేసిన పోరాటాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. ఆయన సేవలు, పోరాటాలను స్మరించుకునేలా వనపర్తిలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సముచితమన్నారు.

**ప్రభుత్వ నిర్ణయంపై హర్షం**
పండుగ సాయన్న అక్టోబరు 24న జయంతి, డిసెంబరు 10న వర్ధంతిని ప్రభుత్వపరంగా నిర్వహించేలా కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీ చేయడంపై ముదిరాజ్ వర్గీయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అక్టోబరు 24న హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై ప్రభుత్వ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్న నిర్ణయం అభినందనీయమన్నారు. అదే స్ఫూర్తితో వనపర్తి పట్టణంలోనూ పండుగ సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయనకు సముచిత గౌరవం కల్పించాలని రమాదేవి, కృష్ణ ముదిరాజ్ కోరారు.



# శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయ వార్షికోత్సవంలో పులిమామిడి రాజు

- **శివపార్వతుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహణ**

**సంగారెడ్డి, సెప్టెంబరు 9 (ప్రజాక్షేత్రం):**
సంగారెడ్డి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయ 16వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవంలో భాగంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని వేదపండితులు జంగం మహేష్‌స్వామి, ఇతర పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంగారెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి పులిమామిడి రాజు హాజరై శ్రీ పార్వతీ పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకుల ఆశీర్వాదాలు తీసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శివపార్వతుల కల్యాణోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ.. శివపార్వతుల అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో 23వ కౌన్సిలర్ లక్ష్మీప్రియా భరత్ దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మార్మోగాయి.

# విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

- **రూ.14 వేల కోట్ల బకాయిలు చెల్లించాలి**
- **బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నేతలు**
- **బింగి రాము యాదవ్, వీరపాగ శివ మహారాజ్**

**వనపర్తి, సెప్టెంబర్ 9 (ప్రజా క్షేత్రం) :**
విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు బింగి రాము యాదవ్, వీరపాగ శివ మహారాజ్ డిమాండ్ చేశారు.

బకాయిలు విడుదల చేయకపోవడంతో పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలోని వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ సంయుక్త కమిటీల ఆధ్వర్యంలో బుధవారం భారీ నిరసన చేపట్టారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణం ఎదుట దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలపై మాట్లాడారు.

ఈ సందర్భంగా బింగి రాము యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన దాదాపు రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ఫీజులు చెల్లించలేక కళాశాలల్లో చదువులు కొనసాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆర్థిక సమస్యల కారణంగా కొందరి విద్య మధ్యలోనే నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

వీరపాగ శివ మహారాజ్ మాట్లాడుతూ విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల ప్రభావం లక్షలాది కుటుంబాలపై పడుతోందన్నారు. పేద విద్యార్థుల చదువుకు ఆటంకం కలగకుండా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థులు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు లేకుండా ఉన్నత విద్యను కొనసాగించేలా చూడాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.కార్యక్రమంలో ధర్మ విద్యార్థి సంఘం, జేఏసీ జిల్లా నాయకులు సుబ్బయ్య యాదవ్, మధు, సంధ్యారాణి, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, కావలి కురుమన్న, అశోక్, ఆంజనేయులు, రవి, రమేష్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉల్లాస్ మేళాలో తెలంగాణ స్టాల్‌కు విశేష ప్రశంసలు

- **లంబాడీ సంస్కృతి, అక్షరాస్యత కార్యక్రమాలకు ప్రత్యేక గుర్తింపు**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 9 (ప్రజాక్షేత్రం):**

అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీలోని జవహర్ బాల్ భవన్‌లో నిర్వహించిన *ఉల్లాస్ మేళా (నవ భారత సాక్షరతా కార్యక్రమం)*లో తెలంగాణ రాష్ట్ర స్టాల్ విశేషంగా ఆకట్టుకుంది. తెలంగాణలో ఉల్లాస్ కార్యక్రమం అమలవుతున్న తీరును సందర్శకులు, అధికారులు అభినందించారు. గౌరవ అదనపు కార్యదర్శి అర్చనా శర్మ అవస్తి ఐఏఎస్ తెలంగాణ స్టాల్‌ను సందర్శించి రాష్ట్రంలో ఉల్లాస్ కార్యక్రమం పనితీరు బాగుందని ప్రశంసించారు. లంబాడీ జానపద సంస్కృతి, స్థానిక గిరిజనుల అక్షరాస్యత కార్యక్రమాలను పరిశీలించి మహిళా వాలంటీర్లు నిర్వహిస్తున్న కార్యక్రమాలను అభినందించారు.

**రాజేశ్వరి సక్సెస్ స్టోరీ**

కాశిపేట మండలంలోని లంబాడీ తండాకు చెందిన వాలంటీర్ రాజేశ్వరి 312 మంది గ్రామస్థులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దారు. అంతేకాకుండా 32 మందికి ఉచిత వృత్తి శిక్షణలో భాగంగా కుట్టు శిక్షణ అందించారు. ఆమె సేవలను గుర్తించిన నిర్వాహకులు రాజేశ్వరిని ప్రత్యేకంగా అభినందించి, సక్సెస్ స్టోరీగా ఇంటర్వ్యూ చేశారు.

సీఎన్‌సీఎల్ ప్రొఫెసర్ ఉషా శర్మ మాట్లాడుతూ.. ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులను సైతం ఉల్లాస్ వాలంటీర్లుగా భాగస్వాములను చేసి అక్షరాస్యత అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

**తెలంగాణ సంస్కృతి ప్రదర్శన**

మేళాలో లంబాడీ నృత్యం, బతుకమ్మ, బోనాలు, పోతురాజు ప్రదర్శనలతో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ఆవిష్కరించారు. డెప్యూటీ డైరెక్టర్ పురుషోత్తం ఆధ్వర్యంలో డీఆర్‌పీలు శాంఖరి, శైలజ, రాజేశ్వరి, కవిత, జ్యోతి, భూమమ్మ, రాజు, హరిలాల్ సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.



డెప్యూటీ డైరెక్టర్ జనరల్ మొహమ్మద్ నుమాన్ మాట్లాడుతూ.. ఢిల్లీలో తెలంగాణ రాష్ట్రం తరఫున ఉల్లాస్ కార్యక్రమానికి ప్రాతినిధ్యం వహించడం గర్వకారణమన్నారు. వివిధ రాష్ట్రాల సంస్కృతులు, సంప్రదాయాలు, అక్షరాస్యత కార్యక్రమాలను తెలుసుకోవడం ద్వారా మెరుగైన విధానాలను అనుసరించి కార్యక్రమాల ఫలితాలను మరింత పెంచుకోవచ్చని తెలిపారు.

రంగారెడ్డి జిల్లా డెప్యూటీ డైరెక్టర్ కె. అనిత మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో వివిధ రాష్ట్రాల విజయగాథలను తెలుసుకోవడం తెలంగాణ ఉల్లాస్ బృందానికి మరింత ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమాన్ని మరింత సమర్థంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.



## బీఆర్ఎస్, బీజేపీలకు బిగ్ షాక్.. కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు!

- **దేవరకద్ర నియోజకవర్గంలో కొనసాగుతున్న చేరికల పరంపర**
- **ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న పలువురు నాయకులు, కార్యకర్తలు**

**మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 9(ప్రజాక్షేత్రం):**

దేవరకద్ర నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతోంది. భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమిస్తాపూర్ 5, 7, 8వ వార్డులకు చెందిన పలువురు బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లోని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి నివాసంలో మున్సిపల్ చైర్మన్ బాలకోటి నాయక్ ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది.

దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో చెన్నగౌడ్, నారాయణ గౌడ్, రఘు గౌడ్, మనోహర్ గౌడ్, చంద్రమౌళి గౌడ్, యుగేంధర్ గౌడ్, నిరంజన్, మీర్, జహంగీర్, మహబూబ్, ఫరీద్, హుస్సేన్ తదితరులు ఉన్నారు.

**ప్రజా పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరిక**

ఈ సందర్భంగా కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందిస్తున్న ప్రజా పాలనకు, దేవరకద్ర నియోజకవర్గంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు దేవరకద్ర నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని నాయకులు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

**కాంగ్రెస్ బలోపేతానికి కృషి**

దేవరకద్ర నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరడం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కదిరే శేఖర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు అఫ్రోజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ పాషా, ముత్యాల నర్సింహులు, చీకురీ రమేష్, ముస్తాక్ షేక్ సాబెర్, సైఫ్, శంకర్ నాయక్, నవీన్ నాయక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆహార కమిషన్ పర్యటన

- **11న ఆహార కమిషన్ క్షేత్రస్థాయి పరిశీలన**

**మేడ్చల్-మల్కాజిగిరి, సెప్టెంబరు 9 (ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్ర ఆహార కమిషన్ ఛైర్మన్, సభ్యులు ఈ నెల 11న మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాలో పర్యటించనున్నారు. రేషన్ దుకాణాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలిస్తారు. ప్రజలు తమ సమస్యలు, అభ్యంతరాలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లవచ్చు. అనంతరం ఐడీఓసీలో సమీక్షా సమావేశం నిర్వహించనున్నారు. అధికారులు అవసరమైన రికార్డులతో హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు.



# ఓటర్ల జాబితాలో పేరు రాలేదా..? మరో అవకాశం!

- **మొరంపల్లి బంజరలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం**
- **అర్హులైన ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారుల సూచన**

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 9 (ప్రజా క్షేత్రం):**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా గతంలో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ వివిధ కారణాలతో ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు కాని అర్హులైన పౌరులకు ప్రభుత్వం మరోసారి అవకాశం కల్పించింది.ఇందులో భాగంగా బుధవారం మొరంపల్లి బంజరలో ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం కొనసాగింది.గతంలో ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ జాబితాలో పేరు కనిపించని అర్హులైన పౌరులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.అదే విధంగా ఓటర్ల జాబితాలో పేర్లలో తప్పులు ఉన్నా, చిరునామా మార్పులు, ఇతర వ్యక్తిగత వివరాల్లో సవరణలు అవసరమైనా సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించి సరిచేసుకునే అవకాశం ఉందని తెలిపారు.కార్యక్రమాన్ని బూర్గంపహాడ్ ఎంపీడీఓ జమాల్‌రెడ్డి దగ్గరుండి పరిశీలించారు.ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించాలని, అవసరమైన ధ్రువపత్రాలను సక్రమంగా తీసుకుని ప్రక్రియను పూర్తి చేయాలని బీఎల్‌ఓలకు సూచించారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి దరఖాస్తును బాధ్యతగా పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు కావడంతో అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రజలు తమ పేరు ఓటర్ల జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని, పేరు లేకపోతే వెంటనే సంబంధిత బీఎల్‌ఓలను సంప్రదించి అవసరమైన దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును నిర్ధారించుకోవాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో బీఎల్‌ఓలు, సంబంధిత అధికారులు పాల్గొని ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.



# చౌదరి డాబా తీరే వేరు!

- **అర్ధరాత్రి దాటినా కొనసాగుతున్న వ్యాపారం..**
- **అక్రమ దందాలపై ఆరోపణలు**

**చేవెళ్ల, సెప్టెంబరు 9(ప్రజాక్షేత్రం):**

చేవెళ్ల-శంకర్‌పల్లి హైవేపై దేవుని ఎర్రవల్లి గేటుకు సమీపంలో ఉన్న ఓ డాబా వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. రాత్రి 1 గంట దాటినా డాబా కార్యకలాపాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. డాబా నిర్వహణ బాధ్యతలు ఎవరు చూస్తున్నారు? ఇంత అర్ధరాత్రి వరకు వ్యాపారం కొనసాగించేందుకు అనుమతులు ఉన్నాయా? అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ఈ డాబాకు సంబంధించి గంజాయి, మద్యం, దొంగతనం, వాహనాల టైర్లు తదితర అక్రమ కార్యకలాపాలపై కేసులు నమోదైనట్లు స్థానికులు చెబుతున్నారు. గతంలో నిర్వహణలో ఉన్న వ్యక్తులు జైలుకు వెళ్లినా పరిస్థితిలో మార్పు కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. అయితే ఈ వ్యవహారాల వెనుక ఎవరి అండదండలు ఉన్నాయన్నది తేలాల్సి ఉంది. డాబాకు వచ్చే యువత, స్థానికుల విషయంలో యాజమాన్యానికి సంబంధించిన కొందరు వ్యక్తులు ఒత్తిళ్లకు పాల్పడుతున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

**అధికారుల నిఘా ఎక్కడ?**

చేవెళ్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోనే ప్రత్యేక ఆపరేషన్ టీమ్ (ఎస్‌ఓటీ) ఉన్నప్పటికీ ఈ వ్యవహారంపై నిఘా ఎందుకు లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారులు తనిఖీలు నిర్వహించి, అనుమతులు, డాబా నిర్వహణ సమయం, గత కేసులు, అక్రమ కార్యకలాపాల ఆరోపణలపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ఆరోపణల్లో వాస్తవం లేకుంటే కూడా అధికారుల విచారణతో అనుమానాలకు తెరపడుతుందని పేర్కొంటున్నారు.



# చర్లపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో సేవా కార్యక్రమం

- **80 మంది పదో తరగతి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ మెటీరియల్ పంపిణీ**

**చర్లపల్లి, సెప్టెంబరు 9(ప్రజా క్షేత్రం):**

కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కమలానగర్ స్ఫూర్తి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు శ్రీవనం విజయ్‌కుమార్ అల్లుడు కీర్తిశేషులు శ్రీ సిరిపురం హరిప్రసాద్ జ్ఞాపకార్థం పదో తరగతి విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ మెటీరియల్‌ను అందజేశారు.

లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కె. కృష్ణారెడ్డి, వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్లు ఎం. సురేష్, శేఖర్‌రెడ్డి 80 మంది విద్యార్థులకు మెటీరియల్‌ను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని ఇంగ్లీష్‌ను ధారాళంగా మాట్లాడే నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.

విశ్రాంత అకౌంట్స్ అధికారి సిరిపురం రంగయ్య మాట్లాడుతూ.. తన కుమారుడు కీర్తిశేషులు హరిప్రసాద్ జ్ఞాపకార్థం గతంలో మాదిరిగానే పదో తరగతి విద్యార్థుల ఎస్‌ఎస్‌సీ పరీక్ష ఫీజును చెల్లించనున్నట్లు ప్రకటించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పావని రెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, పి.ఆర్.పి. రాజు, రూపారెడ్డి, ఎస్. రంగయ్య, భాస్కర్‌రెడ్డి, కె. రేణుక, రమాదేవి, నరేష్, దేవేందర్‌రెడ్డి, ప్రవీణ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి జన్మదిన వేడుకలు

- **ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ**

**ప్రజాక్షేత్రం,మేడ్చల్**

మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి 73వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా మేడ్చల్ పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (ప్రభుత్వ ఆసుపత్రి)లో చికిత్స పొందుతున్న రోగులకు నాయకులు, కార్యకర్తలు పండ్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి నిండు నూరేళ్లూ ఆయురారోగ్యాలతో ప్రజా సేవలో కొనసాగాలని నాయకులు ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం ముందుండే ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు చేపట్టడం సంతోషంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్ యాదవ్, పార్టీ నాయకులు సందీప్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఆకిటి నవీన్ రెడ్డి, అలీ, రఘుపతి రెడ్డి, విష్ణు చారీ, సుశాంత్ రెడ్డి, ప్రభాకర్, శైలేందర్, దగ్గు పవన్, అవుతార్ తో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మేడ్చల్ :మయోర ఇండియా ఉద్యోగుల ఆందోళన ఉధృతం

**ప్రజాక్షేత్రం,మేడ్చల్:**

గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని మయోర ఇండియా కంపెనీ ఉద్యోగుల నిరసన తీవ్రరూపం దాల్చింది. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కంపెనీ ఎదుట ఉద్యోగులు చేపట్టిన ఆందోళనలు నేటికి 24వ రోజుకు చేరుకున్నాయి. అయినప్పటికీ యాజమాన్యం నుంచి సమస్యల పరిష్కారంపై స్పష్టమైన స్పందన లేకపోవడంతో ఉద్యోగులు జాతీయ రహదారిపై అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపారు.

తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు.




# వార్డు 7లో హైమాస్ట్ లైట్ల ప్రారంభం

**జహీరాబాద్, సెప్టెంబరు 8 (ప్రజాక్షేత్రం):**

జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ప్రజల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను మున్సిపల్ చైర్మన్ యూనుస్ అహ్మద్ బుధవారం ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ చౌహాన్ వకీల్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా చైర్మన్ యూనుస్ అహ్మద్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమన్నారు. హైమాస్ట్ లైట్ల ఏర్పాటుతో రాత్రి వేళల్లో ప్రజలకు మెరుగైన వెలుతురుతో పాటు భద్రత కల్పించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు.

7వ వార్డులో ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక యువ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. హైమాస్ట్ లైట్లు అందుబాటులోకి రావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ చైర్మన్ యూనుస్ అహ్మద్, కౌన్సిలర్ చౌహాన్ వకీల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



# కాళోజి చిత్రపటానికి ఘన నివాళి

**మెదక్ సెప్టెంబర్ 09 (ప్రజాక్షేత్రం)**

ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకొని మెదక్ ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎలిజబెత్ అనిత కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాళోజి నారాయణరావు ప్రజల సమస్యలను తన రచనలు, కవితల ద్వారా సమాజానికి తెలియజేసిన గొప్ప ప్రజాకవిగా నిలిచారని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. తెలంగాణ భాష, సంస్కృతి, ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలు, సాహిత్య స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at MR Publications, A-20, Vambay Colony, Upparpally, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500048. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy. Hyderabad, Telangana 501203. Editor: KPRAVEEN KUMAR. Phone number 9177920459, email id: prajakshetram1@gmail.com, https://prajakshetram.com PRGI NO. TGTEL/25/A2394